# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 2, ఏప్రిల్ 2024 | 16 పేజీలు


## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాజన్న ఆలయ అభివృద్ధి

- దేవాదాయ శాఖలో అవినీతిపై విచారణ జరిపిస్తున్నాం
- రాజన్నను దర్శించుకున్న దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



2లో...

వేములవాడ, ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని సోమవారం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.



### రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 40

సహర్
ఉ॥ 04 : 50

# నేటికి ఖరారు కాని కాంగ్రెస్ అభ్యర్థి



2 లో..

**ఆశావాహుల్లో ఉత్కంఠ**

**రోజుకో అభ్యర్థి పేరు ప్రచారంలోకి**

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: ఉద్యమాల పురిటి గడ్డ.. ఎందరో దేశ నాయకులను అందించిన గడ్డ కరీంనగర్ జిల్లా. తెలంగాణ ఉద్యమం నుండి రాష్ట్ర సాధన వరకు జిల్లాలో ఏమి జరిగిన కీలకమే.. మరి అటువంటి జిల్లాలో కరీంనగర్ ఎంపీ పార్లమెంట్ స్థానం కైవసం చేసుకునేందుకు బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు గడిచిన సంవత్సరకాలంగా ప్రజల్లోనే ఉంటూ ఓట్లకోసం పావులు కదుపుతున్నారు. అయినా ఇప్పటి వరకు కాంగ్రెస్ అభ్యర్థి టిక్కెట్ ఖరారు కాకపోగా రోజుకో అభ్యర్థి పేరు ప్రచారంలోకి వస్తున్నట్లు తెలుస్తోంది.

# అధికారంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకోలేదు



- బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోలులో క్వింటాల్‌కు 10 కిలోల తరుగు కటింగ్
- ఎంపీ సీట్ల కోసం కేసిఆర్ మొసలి కన్నీరు
- ఆరు గ్యారెంటీల హామీలు అమలు చేస్తాం
- ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

2 లో..

పెద్దపల్లి, ప్రభాతవార్త: మాజీ సిఎం కేసిఆర్ అధికారంలో ఉన్న పది సంవత్సరాలు ఏనాడూ రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని, అలాంటిది ఇప్పుడు రైతుల పేరిట ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్నారని, ఇది సరైంది కాదని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాజీ సిఎం కేసిఆర్‌పై మండిపడ్డారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్‌కె గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

# వడదెబ్బ గురికాకుండా ప్రజలకు అవగాహన కల్పించండి

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2లో...

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త : ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బకు గురికాకుండా ప్రజలు అప్రతమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు.

# తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోండి

- యాసంగి ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి
- వీడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టర్లతో సిఎస్ శాంతకుమారి

2వ పేజీలో...




పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: రానున్న రెండు నెలల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామానికి, జనావాసానికి తాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వేసవిలో తాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనపై, వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

# నేటికి ఖరారు కానీ కాంగ్రెస్ అభ్యర్థి

**మొదటి పేజి తురువాయి..**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో గడిచిన సంవత్సర కాలంగా ప్రజలకు అందుబాటులో ఉన్న బీజేపీ అభ్యర్థి ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ కుమార్ వైపే బీజేపీ అధిష్టానం మొగ్గు చూపి టికెట్ కేటాయించింది.. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ నుండి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు ఆ పార్టీ అధిష్టానం కేటాయించింది... అయితే టికెట్ కేటాయించాక ముందు నుండే వీరిద్దరూ నిత్యం నియోజకవర్గంలో అందుబాటులో ఉంటూ గెలుపుపై వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.. వీరికి కలిసి వచ్చే ఏ అవకాశాన్ని, అంశాన్ని వదులుకోకుండా ముందుకు సాగుతున్నారు.

**కార్యకర్తలను కాపాడుకునే పనిలో బీఆర్ఎస్..** బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో అధికారంలో ఉంది. అందుకు తగ్గట్టుగానే, ఆ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్ని పార్టీల కంటే ముందే ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులను ప్రకటిస్తూ ఉండటం పరిపాటి... ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారం కోల్పోవడంతో గెలుపు కొంత సమస్యగా ఏర్పడింది.. ఎందుకంటే బీఆర్ఎస్ పార్టీని వీడి కొంతమంది ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు ఇతర పార్టీల్లో చేరడం ఈ మధ్యకాలంలో ఎక్కువగా కనిపిస్తుంది... ఈ విషయంపై దృష్టి సారించిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వినోద్ కుమార్ వేరే పార్టీల్లోకి ఎవరు వెళ్లకుండా కట్టడి చేయడంలో తీవ్రంగా శ్రమిస్తూ, మంచి ఫలితాలు సాధిస్తున్నారనే విషయం స్పష్టం అవుతోంది... పార్లమెంట్ పరిధిలో 7 నియోజకవర్గాలు ఉంటే అందులో 3 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన విషయం తెలిసిందే.. ఈ విషయం బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న వినోద్‌కు కలిసి వచ్చే అంశం.. అదేవిధంగా 2014 నుండి 2019 వరకు ఇదే పార్లమెంట్‌కు ఆయన ఎంపీగా వ్యవహరించారు... అంతేకాకుండా 2019 ఎన్నికల్లో ఓడిపోయినా నాటి నుండి నేటి వరకు ఆయన నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉన్నారు.. ప్రస్తుతం ఎన్నికల ప్రచారంలో ఆయన నిమగ్నమయ్యారు.

**పాదయాత్రతో ప్రజల్లోకి బండి..** ఇక బీజేపీ పార్టీ నుండి ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ కుమార్‌కు పార్టీ అధిష్టానం టికెట్ కేటాయించింది... దీంతో ఆయన కూడా ఎన్నికల ప్రచారంలో నిమగ్నమయ్యారు... ఇప్పటికే రెండు నుండి మూడు సార్లు పాదయాత్రను నియోజకవర్గంలో కొనసాగించి, ప్రజా సమస్యలపై పోరాటం చేశారు. 2014, 2018లో కరీంనగర్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి బండి సంజయ్ కుమార్ ఓడిపోయారు.. రెండు సార్లు పోటీ చేసి ఓడిపోయాను ఒక్క ఛాన్స్ ఇవ్వండి అనే సెంటిమెంట్ ఒకవైపు, హిందూత్వ ఎజెండా మరోవైపు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి 2019లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేసి గెలుపొందిన విషయం తెలిసిందే... ఒకసారి పోటీ చేసి గెలిచారు, ఆయనకు ఇప్పుడు ఒక్క ఛాన్స్ అనే సెంటిమెంట్ పనిచేసే అవకాశం చాలా తక్కువ అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు... బండి సంజయ్ కుమార్ ఈసారి ప్రధానంగా పాదయాత్రలు, హిందూత్వ ఎజెండా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చరిష్మా, నియోజకవర్గంలో చేసిన అభివృద్ధే ప్రధాన అస్త్రాలుగా మలచుకొని ముందుకు సాగుతున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి... ఎన్నికల ప్రచారంతో పాటు జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించుకుంటూ బండి సంజయ్ ముందుకు సాగుతున్నారు.

**ఇంకా అభ్యర్థిని ప్రకటించని కాంగ్రెస్...** ఇక కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి విషయానికి వస్తే అసలు ఇప్పటివరకు కాంగ్రెస్ అభ్యర్థిని అధిష్టానం ప్రకటించలేదు.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి కూడా ఎంపి అభ్యర్థి టికెట్ ప్రకటించక పోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు టికెట్ ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది... టికెట్ రేపు లేదా ఎల్లుండి ప్రకటిస్తారు అనే చర్చ జిల్లాలో కొనసాగుతోంది... 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రకటించడంలో కూడా ఎక్కువ సమయం తీసుకున్న విషయం అందరికీ తెలిసిందే... అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల వేసే సమయంలో అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించడంతో, ప్రచారంలో కూడా వెనుకంజలో ఉండి ఓటమి పాలైనట్లు బహిరంగంగానే వాదనలు వినిపించాయి... అదే తప్పు మరోసారి కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో చేస్తే ఈసారి కూడా గెలుపు అవకాశాలు ఉన్నా, విజయాన్ని చేజార్చుకునే అవకాశాలు లేకపోలేదు అనే చర్చ నియోజకవర్గంలో కొనసాగుతోంది... పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 నియోజకవర్గాల్లో ఎప్పుడు సమావేశాలు నిర్వహించి నాయకులు, కార్యకర్తలకు ఎప్పుడు దిశానిర్దేశం చేస్తారనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి... ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 4 ఎమ్మెల్యే స్థానాలను కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకుంది... ఈ విషయం ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసే వారికి కలిసొచ్చే అంశమే అయినప్పటికీ ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇంకా టికెట్ ఎవరికి కేటాయించలేదు... మరి టికెట్ ఆశిస్తున్న వారిలో వెలిచాల రాజేందర్ రావు, ప్రవీణ్ రెడ్డి, తీన్మార్ మల్లన్న పేర్లు బలంగా వినిపిస్తున్నాయి... వీరితో పాటు మరో పేరు కూడా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ముందు రాష్ట్ర నాయకులు ఉంచినట్లు సమాచారం.. ఏది ఏమైనప్పటికీ ఇప్పటివరకు కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించకపోవడంతో పార్టీ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.

**మొత్తానికైతే మొదలైన పార్లమెంట్ ఎన్నికల వేడి..** పార్లమెంట్ ఎన్నికల వేడి కరీంనగర్ జిల్లాలో మొదలైందనే చెప్పుకోవచ్చు... మూడు ప్రధాన పార్టీలు బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య గట్టి పోటీ నెలకొననుంది. ఇప్పటికే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థులు నియోజకవర్గంలో గ్రౌండ్ వరకు మొదలు పెట్టి, సభలు, సమావేశాలు నిర్వహిస్తూ ప్రజల్లోకి వెళ్తున్నారు... ఈ విషయంలో కాంగ్రెస్ రెండడుగులు వెనుకంజలో ఉందనే చెప్పుకోవచ్చు... కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ప్రకటన తర్వాత కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏమైనా గెలుపు, ఓటమిలపై మార్పులు, చేర్పులు వచ్చే అవకాశాలు అయితే కనిపిస్తున్నాయి... ఈసారి జరగబోయే ఎన్నికలను అన్ని పార్టీలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు స్పష్టం అవుతోంది. కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపెవరిదో తెలియాలంటే ఎన్నికల ఫలితాల వరకు వేచి చూడాల్సిందే మరి.

# అధికారంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకోలేదు

**మొదటి పేజి తురువాయి..**

ప్రకృతి వైపరిత్యం వల్ల రాష్టంలో కొంత పంట నష్టం జరిగితే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బిఆర్ఎస్ పార్టీ రాజకీయం చేయడం సిగ్గు చేటని అన్నారు. అధికారంలో ఉన్న 10 సంవత్సరాల పాటు రైతులను పట్టించుకోలేదని, కెసిఆర్ ఎంపీ సీట్ల కోసం ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. రైతు సంక్షేమానికి పెద్దపీట కాంగ్రెస్ ప్రభుత్వం వేస్తుందని అన్నారు. టేలాండ్ ప్రాంత రైతులు పంట నష్టపోకుండా ఉండేందుకు డి 83, 86 కాల్వల ద్వారా రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నారని, తమ ఎమ్మెల్యేలు విజయ రమణా రావు, ఎస్ఆర్ఎస్పి అధికారులతో ఎప్పటికప్పుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ అహర్నిషలు రైతుల పడ్డ కష్టానికి ఫలితం అందేలా కృషి చేస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో మంథని ప్రాంతానికి చుక్క నీరు కూడా రాలేదని, మూడు పిల్లర్లు కుంగిపోయి ప్రాజెక్ట్‌కు ప్రమాదం ఏర్పడిందని, ఈ పాపం గత ప్రభుత్వానిది కాదా అని ప్రశ్నించారు. రాష్టంలో విద్యుత్ కొరత లేకుండా ఉండేందుకు గత ప్రభుత్వం ఫిబ్రవరి, మార్చి మాసాల్లో వినియోగించిన కరెంట్ కంటే ఎనిమిది శాతం అధికంగా కరెంట్ కొనుగోలు చేసి మరీ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఎక్కడా విద్యుత్ కోతలు లేవని, రాష్టంలో ఎటువంటి విద్యుత్ కోతలు లేకున్నా ప్రతిపక్షాలు అసత్యపు ప్రచారాలు చేస్తున్నాయని, ప్రజలు దీన్ని నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి జీరో బిల్లు అందిస్తామని అన్నారు. సాంకేతిక సమస్యలతో జీరో బిల్లు రాకుంటే సంబంధిత ఎంపిడిఓ కార్యాలయంతోపాటు మున్సిపల్‌కార్యాలయంలో సవరణ కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకున్న వినియోగదారులు బిల్లులు కట్టాల్సిన అవసరం లేదని, బిల్లు కట్టకుండా వారి సరఫరాను విద్యుత్ శాఖ సిబ్బంది తొలగించకుండా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. రైతులను ఆదుకుంటామని, ప్రకృతి వైపరిత్యం వల్ల కొంత పంట నష్టం జరిగిందని, నిజంగా పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తమ ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తుందని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణంలో భాగంగా ఇప్పటికే 35 కోట్ల ఫ్రీ టికెట్లు జారీ చేశామని అన్నారు. 500 రూపాయలకే సిలిండర్ అందిస్తున్నామని, ఆరోగ్య శ్రీని 10లక్షల రూపాయలకు పెంచామని, పెద్దపల్లి జిల్లాలో 15 కోట్ల రూపాయల వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చామని మంత్రి శ్రీధర్‌భాబు పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెడతామని, ఆరు గ్యారెంటీలో ప్రతి పథకానికి పూర్తి స్థాయిలో నిధులు కేటాయిస్తామని అన్నారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చింది కెసిఆరే, గత బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, రాష్ట ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేశారని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఐదు సంవత్సరాలలోపు పత్తిపాక రిజర్వాయర్‌ను పూర్తి చేస్తామని అన్నారు. సమాజంలో నాలుగో పిల్లర్‌గా ఉన్న జర్నలిస్టులకు ఎన్నికలు అవగానే ఇంటి స్థలాలు, ఇండ్ల మంజూరుపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ అతి పెద్ద నేరమని, చట్టానికి ఎవరూ అతీతులు కాదని, తప్పు చేసిన వారు ఎంతటి వారైనా శిక్ష అనుభవించక తప్పదన్నారు. కానీ భారాసా పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య లిక్కర్ స్కాం, ఫోన్ ట్యాపింగ్, ఇతర అవినీతి ఆరోపణలపై ప్రజలకు జవాబు చెప్పలేక పోతున్నామని, పోటీ నుంచి తప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారని అన్నారు. మీడియా సమావేశంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, మినుపాక ప్రకాష్ రావు, నూగిళ్ల మల్లయ్య, లంక సదయ్య, ఊట్ల వరప్రసాద్, అంతటి అన్నయ్య గౌడ్, గోపగాని సారయ్య గౌడ్, భూషణవేణి రమేష్ గౌడ్, మస్రత్, జగదీష్, ఈర్ల స్వరూప నాయకులు పాల్గొన్నారు.

# వడదెబ్బ తలకుండా ప్రజలు అవగాహన కల్పించాలి

**మొదటి పేజి తురువాయి..**

జిల్లా సమీకృత కార్యాలయంలో ఎండదెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రతల సూచించే వాల్ పోస్టర్ జిల్లా కలెక్టర్ అవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎండదెబ్బ తగకుండా జాగ్రతలు పాటించాలని అన్నారు. చిన్నారులకు వయోవృద్దులకు ఇంటికే పరిమితం కావాలని ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని అన్నారు. బయటకి వెళ్లెటప్పుడు గొడుగు లేక టోపిని ధరించాలని అన్నారు. ప్రజలు తగు జాగ్రతలు తీసుకొని వేసవి కాలంలో జాగ్రతలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గౌతిమి, ఖీమ్యానాయక్, వైద్య అధికారులు తదితరలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాజన్న ఆలయ అభివృద్ధి

**మొదటి పేజి తురువాయి..**



ఆలయంలో స్వామివారికి మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి కల్యాణ మండపంలో అర్చకులు ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాజన్న ఆలయ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంతానికి గురయ్యాయని, వాటిపై విచారణ జరిపించి, దేవుడు పేరు మీదనే రిజిస్ట్రేషన్ చేసి, పాస్ బుక్‌లు అందజేస్తామని చెప్పారు. ఆలయాల అభివృద్ధి కోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించి ప్రపంచ వ్యాప్తంగా నిధులను తీసుకు వచ్చే ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. కాకతీయుల కాలంలో నిర్మించిన అన్ని ఆలయాలను తిరుపతి దేవస్థానం నిధుల ద్వారా అభివృద్ధి చేస్తామని తెలిపారు. గతంలో జరిగిన దోపిడీలు లేకుండా ఆలయాలను అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. బాసరలో జరిగిన అవినీతిపై అనేక ఫిర్యాదులు వచ్చాయని, విచారణకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. త్వరలోనే రాజన్న ఆలయ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించి, అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, రాజన్న ఆలయ మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు రాకేష్, కాంగ్రెస్ నాయకులు పుల్కం రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాకు సత్వర చర్యలు తీసుకోండి

**మొదటి పేజి తురువాయి..**

సోమవారం రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వేసవిలో తాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనపై, వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట ప్రభుత్వ కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీటి సరఫరాపై అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకొని సన్నద్ధంగా ఉండి, ప్రతి రోజూ తాగునీటి సరఫరాను పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎక్కడ, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. తాగునీటి సరఫరా పరిశీలనకు ప్రత్యేక అధికారులను నియమించడం జరుగుతుందని తెలిపారు. నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై కొనుగోలు చేయాలని సూచించారు. పాఠశాలలో మౌళిక వసతుల పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ నియంత్రణకు చర్యలు చేపట్టాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో, ఎంపిడిఓ, తహశీల్దార్ కార్యాలయాల్లో తాగునీటి కేంద్రాలు ప్రారంభించాలని, ఎండదెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రచారం చేసి విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పి సిఈవో నరేందర్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ కె.పూర్ణ చందర్, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా జి.శ్రీను, సంబంధిత అధికారులు తదితరులున్నారు.






## రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

మెటుపల్లి, ఏప్రిల్1, (ప్రభాతవార్త):-

మెటుపల్లి మండలంలోని రాజేశ్వరరావుపేట గ్రామ శివారులోని వరద కాలువ బ్రిడ్జి వద్ద జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కథలపూర్ మండలంలోని పోతారం గ్రామానికి చెందిన వెలుమల దీక్ష అనే యువతి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం దీక్ష నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి గ్రామంలో ఉన్న తన సొంత అక్క ఇంటికి వెళ్లింది. కాగ తన బావయైన కొత్తపల్లి దిలీప్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై పోతారం తిరిగి వెళ్లుతుండగా మండలంలోని రాజేశ్వరావుపేట వరద కాలువ బ్రిడ్జి వద్ద ఎర్రాపూర్ గ్రామ మట్టి రోడ్డు నుండి రాళ్లలోడుతో వస్తున్న టిప్పర్ ఎపి18టిహెచ్ 34గల వాహనం ఒక్కసారిగా జాతీయ రహదారిపైకి అతివేగంగా వచ్చి నిర్లక్ష్యంగా యూటర్న్ తీసుండగా ద్విచక్రవాహనంను ఢీ కొనడంతో వెనుకాల కూర్చు దీక్ష టిప్పర్ టైర్ల క్రింద పడి తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై అనిల్ పేర్కొన్నారు.మృతురాలి బావ



దిలిప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా అక్రమంగా వరద కాలువ వెంట ఉన్న రాళ్లను నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి క్రషర్ వారు తరలిస్తున్నట్లు ఇరిగేషన్ అధికారులకు ప్రజలు తెలిపినా పట్టించుకోవడంతోనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు.అలాగే ఇటీవల అక్రమంగా రాళ్లలోడుతో రాజేశ్వరరావుపేట, బండలింగాపూర్ గ్రామాల మీదుగా టిప్పర్‌లు పోతుండగా గ్రామస్తులు అడ్డుకొని అధికారులకు తెలిపినా ఫలితం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# సోమవారం సంత... స్థలం లేక చింత





- మార్కెట్‌కు స్థలం లేక రోడ్డుపైనే అమ్మకాలు
- ప్రయాణీకులకు తప్పని ఇబ్బందులు

మేడిపల్లి, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే సంత వలన ప్రయాణీకులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. బస్టాండ్ సమీపంలోనే కూరగాయల అమ్మకాలతో పాటు బట్టలు, వండ్లు విక్రయిస్తుంటారు. బస్టాండ్ ఆవరణలోనే వారసంత జరుగుడంతో ఇటు ప్రయాణీకులకు అటు వాహనదారులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెళ్లిళ్ల సీజన్ సమీపించడంతో పెళ్లిళ్ళకు కావాల్సిన దుస్తులకు కోసం కోరుట్ల లేదా జగిత్యాల పట్టణాలకు వెళ్ళేందుకు ప్రయాణీకులు అక్కడ ఆగాల్సి ఉంటుంది. బస్టాండ్ ఆవరణ కూరగాయల మార్కెట్‌తో నిండడంతో ప్రయాణీకులు కొంత మేరా ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తున్నది. చుట్టు ప్రక్కల గ్రామాలైన కట్లకుంట, కొండాపూర్, మోహనరావు, మేడిపల్లిలోని రైతులు పండించిన కూరగాయల విక్రయించడానికి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ వద్దకు వస్తుంటారు. దీంతో పాటు ఎండు మిర్చి సీజన్ కావడంతో సంత రద్దీగా ఉంటుంది. దీనికి తోడు కోరుట్ల, జగిత్యాల వెళ్ళే వాహన దారులు వారి వారి వాహనాలను రోడ్డు ప్రక్కనే నిలిపి కూరగాయలు కొనుగోలు చేస్తుంటారు. అలా చేయడంతో చిన్న చిన్న ప్రమాదాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. వాహన దారులు రోడ్డుపైనే వాహనాలు నిలుపడంతో నిజామాబాద్, కరీంనగర్ వెళ్ళే వాహనాలు ఆపడానికి చాలా ఇబ్బందిగా మారింది. ప్రయాణీకులు, రైతులు ఎదుర్కోంటున్న ఇబ్బందులపై దృష్టి సారించి అధికారులు మార్కెట్ స్థలం కేటాయించి ప్రమాదాలు జరుగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## సైకిల్‌పై ప్రయాణించి అయోధ్య బాలరాముని దర్శించుకున్న గురుస్వామి

రాయికల్, ప్రభాతవార్త

మండలంలోని రామారావుపల్లె గ్రామానికి చెందిన మాసం మారుతీ గురుస్వామి గత నెల 16వ తేదిని సైకిల్‌పై ప్రయాణించి అయోధ్య బాలరాముని దర్శించుకొని రావడం జరిగిందని గ్రామానికి చెందిన గురుస్వామి సామల్ల వేణు సోమవారం తెలిపారు. మారుతి స్వామి మాట్లాడుతూ సైకిల్ ప్రయాణించి అయోధ్య బాలరాముడి దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మారుతి స్వామి



పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిషోర్, వంశీ, హరికృష్ణ, బ్రహ్మయ్య, శివ, రంజిత్, రాజు, మళ్ళాద్రి, మహేష్‌లు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా ప్రభుత్వం నెరవేర్చడం లేదు

- నష్టపోయిన రైతులకు ఎకరాకు 20వేలు చెల్లించాలి
- ముస్తాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు మెరుగు అంజా గౌడ్
- తహశీల్దార్‌కు బిజెపి నాయకుల వినతి

ముస్తాబాద్, ప్రభాతవార్త.

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పట్ల చిన్న చూపు చూడటం సరికాదని, రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా ప్రభుత్వం నెరవేర్చడం లేదని ముస్తాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు మెరుగు అంజా గౌడ్ అన్నారు. వడగళ్ల వానకు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ముస్తాబాద్ తహశీల్దార్‌కు మండల బిజెపి నాయకులు సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు ఎకరాకు 20వేల రూపాయల చొప్పున తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. వంద రోజులలోపు 2లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు చేయలేదని అన్నారు. రైతు భరోసా కింద ఒక ఎకరాకు 15వేలు ఇస్తామని చెప్పి దాన్ని కూడా అమలు చేయడం లేదని అన్నారు. వంటపై 500 రూపాయల ఇస్తామని చెప్పిన ఇప్పటి వరకు దాని ఊసేలేదని అన్నారు. ఐకెపి సెంటర్లను ఏర్పాటు చేసి తరుగుతు తీయకుండా కొనుగోలు చేయాలని, వసల్ బీమా అమలు అయ్యేటట్లు చేయాలని, ఎండిపోతున్న పంటలకు సాగునీరు అందించాలని, రైతులకు సబ్సిడీపై విత్తనాలు అందేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, వడగళ్ల వానకు నష్టపోయిన మామిడి రైతులకు ఎకరాకు లక్ష రూపాయల పరిహారం చెల్లించాలని, వెంటనే రైతులకు ఇచ్చిన అన్ని హామీలను, నష్టపోయిన రైతులకు పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు వారి వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు మెంగని మహేందర్, జిల్లా అధికార ప్రతినిధి సంతోష్ రెడ్డి, సీనియర్ నాయకులు క్రాంతి శ్రీనివాస్, కృష్ణ, రమేష్, సత్యం, గోపి, కళ్యాణ్, మహేష్, శ్రీను తదితరులున్నారు.



## నేరాలు-దారుణాలు

## డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య

పెగడపల్లి,ప్రభాతవార్త :

మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన పూసాల వైష్ణవి(20) అనే యువతి డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ఫెయిల్ అయినందున జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించగా కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం ఆసుపత్రి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించిందని కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

## విద్యుత్ ఘాతంతో కౌలు రైతు మృతి

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన పిట్టల సంపత్ (36)అనే యువకోలు కౌలు రైతు ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై మృతిచెందినట్లు సోమవారం తెలిపారు. మానకొండూర్ సీఐ మాదాసు రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం లింగాపూర్ గ్రామానికి చెందిన పిట్టల సంపత్ అనే కౌలురైతు గ్రామానికి చెందిన మాధవాచారి వద్ద రెండు ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని గత కొంతకాలంగా జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. వ్యవసాయ విద్యుత్ మోటారు గత రెండురోజులుగా కరెంటు సమస్యతో పనిచేయకపోవడంతో సంపత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి బ్రేకర్ ఆఫ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై పొలంలోనే పడి అక్కడే మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకుని పోలీసులకు సమాచారం అందించారు. మృతుని భార్య మమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ తెలిపారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో మండలంలో పది రోజుల్లోనే ఇద్దరు రైతులు విద్యుత్ ఘాతానికి మృతిచెందారు.

## నవోదయ ప్రవేశ పరీక్షలో సీట్లు సాధించిన విద్యార్థినిలు

రాయికల్, ప్రభాతవార్త





మండల కేంద్రంతో పాటు ఇటిక్యాల గ్రామానికి చెందిన వి. అక్షర, గుండ సాహితీలు జవహర్ నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో సీట్లు సాధించగా ఎంపీటీసీ కొమ్ముల రాధా ఆదిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఏలేటి జలంధర్‌రెడ్డి, నాయకులు కొక్కు శేఖర్, గణేష్, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు విద్యార్థినిలను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థినిల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .

## దాడికి పాల్పడ్డ వ్యక్తిపై కేసు నమోదు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో ఇంటి స్థలం విషయంలో దాడికి పాల్పడ్డ సంఘటనలో గుండోజీ శ్రీనివాస్‌పై సోమవారం కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. గుండోజి రాజేశం, శ్రీనివాస్ అన్నదమ్ములు కావడంతో ఇంటి వద్ద స్వల్ప ఘర్షణ జరగడంతో శ్రీనివాస్ రాజేశంపై గొడ్డలి కామతో దాడి చేయడంతో శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.


**టజునస్త్యై...**

సిరిసిల్ల పట్టణంలోని తుక్కరావుపల్లే గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 777/A/2,ACO-07 గుంటల స్థలం కోర్టు పరిధిలో ఉంది. ఈ స్థలం మేడుదల సంధ్య W/o తిరుపతి గారిది..ఈ స్థలం 0-5,405/2022 కేసు విచారణలో ఉన్నది.. కావున ఈ స్థలం అమ్మ రాదు,కొనరాదు..

ఇట్లు...
మేడుదల తిరుపతి S/o ఎల్లయ్య.
Ph: 8019796775..
7207095159..

## బార్ అసోసియేషన్ సభ్యుల ప్రమాణస్వీకారం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త




2024-25సంవత్సరానికి ఎన్నికైన బార్ అసోసియేషన్ కోరుట్ల నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం కోరుట్ల కోర్టు బార్ అసోసియేషన్ హాల్‌లో న్యాయమూర్తి సమక్షంలో చేపట్టారు. అధ్యక్షునిగా తన్నీరు శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షులుగా తోట ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా సుతారి శ్రీనివాస్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ మద్దుల రోజా, లేడి రిప్రజెంటేటివ్‌గా చాప వందన, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా కస్తూరీ రమేష్, కొంపల్లి సురేష్, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా సయ్యద్ అనాసొద్దీన్, ఊరడి నరేందర్, దీపలు ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన మచ్చ రమణమూర్తి, చెన్న విశ్వనాథం, ఓటారికారి శ్రీనివాస్, సంగ విజయ్ సాయిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన కౌన్సిలర్ భర్త

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువతికి ప్రసవ నిమిత్తం ఏ-పాజిటివ్ రక్తం అవసరమని సేవాదల్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజుకు తెలిపారు. స్పందించిన ఆయన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కౌన్సిలర్ భర్త ఆడెపు మధు రక్తదానం చేసి ఆదుకున్నాడు. రక్తదానం చేసిన మధును రోగి బంధవులు, వైద్యులు, సేవాదళ్ అధ్యక్షులు నాగరాజులు అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

రాయికల్, ప్రభాతవార్త.



మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు దిండిగాల రామస్వామి గౌడ్, ఉప్పు మడుగు ఫ్యాక్స్ వైస్‌చైర్మన్ దుంపల స్వామిరెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ సుందరగిరి మురళీ, చెదల శంకర్, నీలి రాజమల్లయ్య, ముక్కెర నరేష్, నీలి నర్సయ్య, సోమ రాజు, జవ్వాజి అక్షయ్‌లు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సోమవారం జగిత్యాలలోని ఇందిరా భవన్‌లో జకిలేటీ రాజురావు (లక్ష్మీ నరసింహారావు) ఆధ్వర్యంలో ఎమ్మెల్సే తాటిపర్తి జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండపల్లి రవీందర్ రావు, సోమ వెంకటేష్,సుందరగిరి గంగాధర్, దిండిగాల జగన్, జవ్వాజి నవీన్, దుంపాల నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్షలో సీట్లు సాధించిన విద్యార్థినిలు

రాయికల్, ప్రభాతవార్త.



మండల కేంద్రంతో పాటు ఇటిక్యాల గ్రామానికి చెందిన వి. అక్షర, గుండ సాహితిలు జవహర్ నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో సీట్లు సాధించిగా ఎంపీటిసీ కొమ్ముల రాధా ఆదిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఏలేటి జలంధర్‌రెడ్డి, నాయకులు కొక్కు శేఖర్, గణేష్, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు విద్యార్థినిలను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థినిల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్‌పై ప్రయాణించి ఆయోధ్య బాలరాముని దర్శించుకున్న గురుస్వామి

రాయికల్, ప్రభాతవార్త.



మండలంలోని రామారావుపల్లె గ్రామానికి చెందిన మాసం మారుతీ గురుస్వామి గత నెల 16వ తేదిని సైకిల్‌పై ప్రయాణించి ఆయోధ్య బాలరాముని దర్శించుకొని రావడం జరిగిందని గ్రామానికి చెందిన గురుస్వామి సామల్ల వేణు సోమవారం తెలిపారు. మారుతి స్వామి మాట్లాడుతూ సైకిల్ ప్రయాణించి ఆయోద్య బాలరాముడి దర్శించుకోవడం ఆదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మారుతి స్వామి పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిషోర్, వంశీ, హరికృష్ణ, బ్రహ్మయ్య, శివ, రంజిత్, రాజు, మళ్యాద్రి, మహేష్‌లు పాల్గొన్నారు.

## మానస ఎక్సలెన్స్‌లో ఆధునాతన సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించిన

### జిల్లా విద్యాధికారి జగన్‌మోహన్‌రెడ్డి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



మానస ఎక్సలెన్స్ స్కూల్లో సోమవారం రోజున ప్రత్యేకంగా నిర్మించిన నూతన భవనంలో అత్యధిక అధునాతన టెక్నాలజీతో సకల సౌకర్యాలతో ప్రత్యేకంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్‌ను జగిత్యాల జిల్లా విద్యాధికారి డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో సైన్స్ ల్యాబ్‌ని తప్పనిసరి కలిగి ఉండాలని అన్నారు. చాలా ఖర్చుతో కూడిన ఇంతటి ఆదునాతన సైన్స్ ల్యాబ్‌ను సమకూర్చిన సందర్భంగా పాఠశాల యాజమాన్యాన్ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బి. శ్రీనివాస్, ప్రైవేట్‌పాఠశాల సంఘం ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్‌బాబు, డైరెక్టర్లు హరిచరణ్‌రావు, మౌనికరావు, ప్రిన్సిపల్ రజితరావు, ఉపాధ్యాయుని ఉపాద్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న నిజాంబాద్ ఎంపి అభ్యర్థి జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని గొల్లపల్లి రోడ్‌లో రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని కీత కార్మిక సహకార సంఘం సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న నిజాంబాద్ ఎంపి అభ్యర్థి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ గీత కార్మికుల హక్కులను కాపాడింది కాంగ్రెస్‌పార్టీ ఆనాడైనా ఈనాడైనా గీతా కార్మికుల అండగా నిలబడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి గీత కార్మిక పెడరేషన్‌కు నిధులు సమకూర్చేలా కృషిచేస్తానని తెలిపారు. గీతా కార్మిక సహకార సంఘ భవనాన్ని పూర్తి చేయడానికి నిధులు కేటాయిస్తానని తెలిపారు. రాబోయే ఎన్నికలలో కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా అండగా నిలబడాలని నిజాంబాద్ ఎంపి అభ్యర్థి జీవన్‌రెడ్డి కోరారు. గీతా కార్మిక సంఘ సభ్యులు మీలాంటి పనిచేసే నాయకుడు ఈ ప్రాంతానికి అవసరమని రాబోయే ఎన్నికల్లో మీ విజయానికి తోడ్పడుతామని గీత కార్మిక హక్కుల కోసం మాట్లాడే మీ నాయకత్వం కావాలని అన్నారు.




## ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం అందజేత

కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:



మండలంలోని పైడిమడుగు గ్రామంలోని హరిజన వాడ చౌకధరల దుకాణంలో 2020 సంవత్సరంలో అవినీతికి పాల్పడుతున్నా రేషన్‌షాప్‌ను తహసీల్దార్, అర్.ఐ సమక్షంలో రద్దు చేశారు. రేషన్ షాప్‌ను ఇంచార్జ్‌కు కేటాయించారు. రేషన్ షాప్ రద్దు చేసి కోత్తగా నోటిఫికేషన్ ద్వారా అర్హత కలిగిన వారికి కేటాయించాలని జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌కు గ్రామ యువకులు చౌకధరల దుకాణం వద్ద వినతిపత్రం అందజేశారు. అవినీతికి పాల్పడుతున్న వారికి కాకుండా అర్హత ఉన్న వారికి కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్, ధర్మయ్య, నితిన్, ప్రమోద్, జగన్, మణిదిప్, లోకేష్, రాకేష్, వినయ్, రామకృష్ణ, మహేష్, యువకులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు ప్రారంభం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండంలోని మాదాపూర్, పైడిమడుగు, మోహన్‌రావుపేట, వెంకటాపూర్ ,అయిలాపూర్, ధర్మారం గ్రామాలలో ఐకెపి వరి కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. అలాగే ధర్మారం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి నాగమణి డీసీఎంఎస్ వరి కొనుగోలు కేంద్రాలన్ని ప్రారంభించారు. నాణ్యమైన వరి ధాన్యం తెచ్చి మద్ధతు ధర పోందాలన్నారు. మహిళ సంఘ సభ్యులకు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏపీఎం శంకర్, సీసీలు సురేంధర్, శాంత, లావణ్య, సింధూజ, హరీష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థాల తొలగింపు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని రైల్వేస్టేషన్, కల్లూర్‌రోడ్‌లో ఉన్న కొబ్బరి బొండాలు, చికెన్ వేస్ట్, బట్టలు, గృహ నిర్మాణ వ్యర్థాలను మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని కొబ్బరి బొండాల వ్యాపారస్తులు, చికెన్ సెంటర్లు, జ్యూస్ సెంటర్లు, ఇతర దుకాణ యాజమానులు మీ దగ్గర ఉత్పత్తి అయిన కొబ్బరి బొండాల చెత్తను, చికెన్‌వేస్ట్, ఇండ్ల నుండి వచ్చే బట్టలు, గృహ నిర్మాణ చెత్తను, ఇతర చెత్తను రైల్వేస్టేషన్ రోడ్డు, అయిలాపూర్‌రోడ్, కల్లూర్ రోడ్, ఇతర రహదారులపైన ఎవరైనా వేస్తే మున్సిపల్ పురపాలకక చట్టం 2019ప్రకారం భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.



జగిత్యాల వార్త

# పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

జగిత్యాల టౌన్,(ప్రభాతవార్త :

జగిత్యాల పృథ్వీ దినపత్రిక జిల్లా ఆముద లింగారెడ్డి గత నెల 28న గురువారం తెల్లవారు జామున 5 గంటలకు వాకింగ్ వెళుతుండగా సెల్‌ఫోన్ పోయింది. ఈ విషయంను రిపోర్టర్ లింగారెడ్డి అదే రోజు మధ్యాహ్నం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని ఐటీ కోర్ సబ్ ఇన్స్పెక్టర్ దినేష్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఐటీ కోర్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రాజేందర్ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు అదే రోజు వెంటనే సిఈఐఆర్ అప్లికేషన్‌లో కేసు నమోదు చేసుకున్నారు. వెంటనే ఐటీ కోర్ సిబ్బంది గత నెల 31న ఆదివారం సాయంత్రం సదరు సెల్‌ఫోన్ ఐఎమ్ఈఐ నెంబర్ ద్వారా ఫోన్ లొకేషన్ జాడ కనుగొన్నారు. అప్రమత్తమైన ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్‌కు చెందిన ఫీల్డ్ ఆఫీసర్ హెడ్ కానిస్టేబుల్ వావిలాల గంగాధర్, స్పెషల్ బ్రాంచికి చెందిన హోంగార్డు ఇలియాస్ ఇరువురు సోమవారం ఫోన్ ఉన్న లొకేషన్ ఆచూకీ తెలుసుకొని సదరు వ్యక్తి నుండి ఫోన్ రికవరీ చేసి ఆముద లింగారెడ్డికి ఇప్పించారు. పోయిన సెల్‌ఫోన్ ఆచూకీ కనుగొని అప్పగించడంలో కీలక పాత్ర పోషించిన ఐటీ కోర్ పోలీస్ ఆఫీసర్లకు ,అటు ఇంటెలిజెన్స్ వావిలాల గంగాధర్, ఎస్బీలో పనిచేస్తున్న ఇలియాస్‌లకు లింగారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



## యాదవ మహాసభ యూత్ రాకార్యదర్శిగా నియామకం

ఎండపల్లి,(ప్రభాతవార్త :



అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన ఎలుక రాజు యాదవ్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ఐలబోయిన రమేష్‌యాదవ్ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఎలుక రాజు యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బద్దుల బాబురావుయాదవ్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు వలుమారు మల్లేష్‌యాదవ్, నాయకులు జెకె శేఖర్‌యాదవ్, మారం తిరుపతియాదవ్, బొబ్బిలి వెంకటస్వామియాదవ్, బినవేణి ముఖేష్‌యాదవ్, ఎలుక భగవాన్‌యాదవ్, జంగ మహేందర్‌యాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## విప్ లక్ష్మణ్‌కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కటారి

గొల్లపల్లి,(ప్రభాతవార్త :



లక్ష్మణ్‌కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావు, ధర్మపురి ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర్‌రావు, ఆయన వెంట గొల్లపల్లి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కిష్టంపేట రమేష్‌రెడ్డి, నాయకులు రఘుపతిగౌడ్, చిలుముల తిరుపతి, నరసింహారెడ్డి, బాలే తిరుపతి మల్లేష్‌యాదవ్, తదితరులు వెంట పాల్గొన్నారు.

## లక్ష్మణ్‌కుమార్ జన్మదిన వేడుకలు జరిపిన కాంగ్రెస్ నాయకులు

గొల్లపల్లి,(ప్రభాతవార్త :



విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ లక్ష్మణ్‌కుమార్ పుట్టిన రోజు సందర్భంగా మండల కాంగ్రెస్‌పార్టీ మాజీ యూత్ అధ్యక్షుడు కిష్టంపేట రమేష్‌రెడ్డి వంద మంది నిరుపేదలకు అన్నదానం చేశారు. అలాగే మండల కేంద్రంలోని వాసవి మాత ఆలయంలో లక్ష్మణ్‌కుమార్ పేరిట అర్చన చేసిన అనంతరం కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. రమేష్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల లోకెల్ల అన్నదానం గొప్పదన్నారు. ఓదార్చే మాటలకన్నా సహాయం చేసే చేతులు మిన్న మానవ సేవ మాధవ సేవ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లెంకి రమేష్, వేణు, రాజేందర్, కట్కం బాస్కర్, రేణికుంట రాజేశం, పెంటయ్య, సత్తయ్య, శ్రీనివాస్, ప్రసాద్, సతీష్‌లు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగించుకోవాలి

ధర్మపురి,(ప్రభాతవార్త :

రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోకూడదని, రైతుల కోసం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగించుకోవాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా డిసిఎంఎస్ మేనేజర్ వెంకటేశ్వరరావు అన్నారు. డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో సోమవారం మార్కెట్ కమిటీ కార్యదర్శి మైలారపు భూమన్నతో కలిసి వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్వింటాల్ ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ. 2203, సాధారణ గ్రేడ్ ధాన్యానికి రూ. 2183 మద్దతు ధర లభిస్తుందని, ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## లక్ష్మి నరసింహస్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నా

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి,(ప్రభాతవార్త :



ధర్మపురి నియోజకవర్గ ప్రజలపై శ్రీ లక్ష్మి నృసింహస్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నానని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. లక్ష్మణ్‌కుమార్ జన్మదినం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయాన్ని సోమవారం ఆయన దర్శించుకున్నారు. దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రాన్ని లక్ష్మణ్‌కుమార్‌కు అందజేశారు. దర్శనం అనంతరం కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్‌ను ఆయన కట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తనపై చూపించిన అభిమానానికి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం, ప్రజల సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, దేవస్థానం, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు వేముల రాజేష్, కుంట సుధాకర్, చిలుముల లక్ష్మణ్, సత్యనారాయణ, సుముఖ్, కాంగ్రెస్‌పార్టీ కౌన్సిలర్లు, దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి 8వ తరం వంశస్తులకు ఘన స్వాగతం

జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త :

శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 8వ తరం వంశస్తులకు సోమవారం ఘన స్వాగతం పలికారు. జగిత్యాల జిల్లా కేంద్రానికి విచ్చేసిన శ్రీ జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 8వ తరం వంశస్తులు సోమవారం ఉదయం 11 గంటలకు, శ్రీ వీరభద్ర స్వాముల వారు వారి ధర్మపత్ని లక్ష్మి భ్రమరాంభిక వారు జగిత్యాల పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయానికి విచ్చేసిన సందర్భంగా ఘనంగా మంగళవాయిద్యాలతో మహిళలు కోలాటలాడుతూ ఘనంగా ఆలయానికి స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని మూల విరాట్ అయిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం గురుదేవులు శ్రీ వీరభద్ర స్వాముల వారిని విశ్వబ్రాహ్మణ కుల బాంధవులు, భక్తులు తదితరులు దర్శించుకొని ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కొడిమ్యాల,(ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలంలోని 9 గ్రామాలలో కొడిమ్యాల, చెప్యాల, అప్పారావుపేట, తిప్పాయపల్లి, చింతలపల్లి, రామ్‌సాగర్, సూరంపేట ,గంగారాం తాండా, గ్రామాల్లో సెర్ప్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సెర్ప్ సిసిలు సోమవారం ప్రారంభించారు. సిసిలు వీరకుమార్, మంగ, స్వరూప ,వారితో పాటు సిఎలు, మహిళా సంఘం వివోలు, గ్రామ కార్యదర్శులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, మత్తు పదార్థాలపై అంగన్వాడీ టీచర్స్‌కు అవగాహన

గొల్లపల్లి,(ప్రభాతవార్త :

డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలు నివారణ గూర్చి గొల్లపల్లి అంగన్వాడీ సెక్టార్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించిన 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది, సిడిపివో నర్సింగరాణి, 1098 సిబ్బంది మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ తల్లులకు కిశోర బాలికలకు, యువతకు డ్రగ్స్, మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల కలిగే నష్టాల గూర్చి తల్లులకు సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కలిపించాలని అన్నారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలు, నష్టాల గూర్చి అంగన్వాడీ టీచర్స్‌కు అవగాహన కలిగించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాలలో ఎన్‌హెచ్‌డి వన్ నిర్వహించి తల్లి, పిల్లల బరువులు చూసి బాలామృతం, కోడిగుడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో 1098 హెల్ప్ లైన్ రజిత, మానస అంగన్వాడీ సూపర్వైజర్ మమత, టీచర్స్ తల్లి, పిల్లలు పాల్గొన్నారు.



# ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయండి

ఓదెల, ప్రభాత వార్త:

ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్కె గార్డెన్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఠాగూర్ లను మర్యాదపూర్వకంగా కలిసి విన్న వించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్నికల మేనిఫెస్టో చైర్మన్ శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 250 గజాల ఇండ్లస్థలం, ప్రతి జూన్ 2న ఉద్యమకారులకు సన్మాన కార్యక్రమం కేవలం కేసులు ఉన్నవాళ్ళే కాకుండా ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన అందరికి కూడా ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని, తమను రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డిని కల్పించాలని కోరగా ఒకరోజు సమయం తీసుకుని కలవడానికి అవకాశం కల్పిస్తామని మంత్రి చెప్పారని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఉద్యమకారులకు ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు అంతా ప్రభుత్వానికి అండగా ఉంటామని, రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం పనిచేస్తామని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ ఫోన్ ద్వారా ఉద్యమకారులకు అండగా ఉంటానని తెలిపారని, వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేయడం జరిగిందని, గత శాసన సభ ఎన్నికలలో కూడా ఉద్యమకారుల అందరం అండగా ఉండి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడేలా కృషి చేశామని అన్నారు. ఉద్యమకారులందరం



కలిసికట్టు ఉండి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ బత్తుల శంకర్, పెద్దపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు దెబ్బట చంద్రకళ, పెద్దపల్లి మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మాధవరపు ఆంజనేయరావు, జిల్లా నాయకులు సాతూరి రాజేశం, పెంచాల మల్లయ్య, అమ్ముల మల్లయ్య, రమేష్, సమ్మిరెడ్డి, చింతకుంట వెంకట రెడ్డి, రాములు, రవి గౌడ్, ఐలయ్య గౌడ్, తిరుపతి, సందీప్, నారాయణ రెడ్డి, రాజేశం, రాజిరెడ్డి, నర్సమ్మ, ఖతీజ, పద్మ, సుమ, హరిత, దుర్గమ్మ, రాజేశ్వరి, రమా దేవి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మండల కార్యాలయాన్ని ప్రారంభించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు

బోయినిపల్లి, ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ కార్యాలయాన్ని మాజీ ఎంపి బోయినిపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు జోగినిపల్లి ప్రేమ్ సాగర్ రావు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్లు సత్యనారాయణ రెడ్డి, లక్ష్మి రాములు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ చెన్నాడి అమిత్ కుమార్, మండల కో ఆప్షన్ మెంబర్ అహ్మద్ అజ్జు, మాజీ ఎంపిపి సత్తినేని భాగ్యలత మాధవ్, వైస్ ఎంపిపి కొనకటి నాగయ్య, డాక్టర్ రమేష్, నల్లగొండ అనిల్ కుమార్, పలు గ్రామాల బిఆర్ఎస్ పార్టీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మేదస్సు దేశ ప్రగతికి మెట్టు లాంటిది

-- ఆల్ఫోర్స్ విద్యసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

మల్యాల, ప్రభాత వార్త:

నేటి విద్యార్థులే రేపటి దేశ ప్రగతికి బాస్ లని, ప్రతి విద్యార్థి చిత్తశుద్ధితో విద్యను అభ్యసించి తనతో పాటు దేశానికి మార్గదర్శకులు కావాలని ఆల్ఫోర్స్ విద్యసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల ఆల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాల ఆనందోత్సవ కార్యక్రమం సందర్భంగా మాట్లాడుతూ... విద్యార్థులు చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనా మల్యాల సిఐ నీలం రవి మాట్లాడుతూ.... ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుడు సూచించిన మార్గంలో నడవాలని, వారి అడుగుజాడల వల్లనే నేడు ఎంతో మంది ప్రభుత్వ ఉద్యోగాలతో ఉన్నత స్థాయిలో సమాజానికి సేవ చేసే అవకాశం లభిస్తుందని అన్నారు. విద్యార్థులు విలువైన సమయాన్ని దుర్వినియోగం చేసుకోకుండా సన్మార్గంలో విద్యనభ్యసించి మోసపూరిత వ్యసనాలకు లోనై చెడు మార్గాలకు లోను కాకుండా ఉన్నత లక్ష్యంతో సమాజానికి ఉపయోగపడాలని అన్నారు. ఈ సందర్భంగా వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించినటువంటి పలు కాంపిటీషన్‌లో గెలుపొందిన విద్యార్థులకు



పాఠశాల అధినేత నరేందర్ రెడ్డి తో పాటు సిఐ రవి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

రాయికల్, ప్రభాతవార్త

మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు దిండిగాల రామస్వామి గౌడ్, ఉప్పు మదుగు ఫ్యాక్స్ వైస్‌చైర్మన్ దుంపల స్వామిరెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ సుందరగిరి మురళీ, చెదల శంకర్, నీలి రాజమల్లయ్య, ముక్కెర నరేష్, నీలి నర్సయ్య, సోమ రాజు, జవ్వాజి అక్షయలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సోమవారం జగిత్యాలలోని ఇందిరా భవన్‌లో జకిలేటీ రాజురావు (లక్ష్మీ నరసింహారావు) ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండపల్లి రవీందర్ రావు, సోమ వెంకటేష్,సుందరగిరి గంగాధర్, దిండిగాల జగన్, జవ్వాజి నవీన్, దుంపాల నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లాలపల్లి శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం

ఎలిగేడు, ప్రభాత వార్త:



ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలోని శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయం ఆవరణలో సోమవారం ధ్వజస్తంభ పునప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితులు మంత్రోచ్ఛరణల మధ్య మంత్ర ప్రతిష్ఠ ప్రధాన పూర్ణాహుతి, మంత్రపుష్పం, యజ్ఞం లాంటి పూజలు నిర్వహించి భక్తులు ఆనందోత్సవాల మధ్య ధ్వజస్తంభ పునప్రతిష్ఠ మహోత్సవాన్ని నిర్వహించారు. శ్రీ మల్లిఖార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని పండితులు ఆశీర్వదించారు. శ్రీ మల్లిఖార్జున స్వామి దేవస్థానం చైర్మన్ కొప్పెర రాజేశ్వర్ రెడ్డి, ధ్వజస్తంభ దాత ఢిల్లేశ్వర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్లా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్ల మనోహర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మల్లిఖార్జున స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గుర్రం మల్లారెడ్డి, శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయ కమిటి వైస్ ప్రెసిడెంట్ మామిడి ఢిల్లేశ్వర్ రెడ్డి, తీపి రెడ్డి మల్లారెడ్డి, బుచ్చి హనుమంత రెడ్డి, ఏలేటి మల్లారెడ్డి, తీపిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి తో పాటు భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై శ్రీ మల్లిఖార్జున స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

## ఓసిపి I ఉద్యోగులను అభినందించిన ఆర్జీ 3 జిఎం

మైటెంక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

2023-24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించినందుకు ఓసిపి 1 ఉద్యోగులను ఆర్జీ 3 జిఎం ఎన్.సుధాకర్ రావు అభినందించారు. సోమవారం ఆర్జీ 3 ఏరియాలోని ఓసిపి 1 ఉపరితల గని ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్జీ 3 జిఎం ఎన్.సుధాకర్ రావు పాల్గొని, నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడంలో భాగస్వామ్యులై అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు జ్ఞాపికతోపాటు స్వీట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఓసిపి 1కు నిర్దేశించిన 30లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 123శాతంతో 37లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించినందుకు అధికారులకు, ఉద్యోగులకు, కార్మిక సంఘాల నాయకులకు అభినందనలు తెలిపారు. అనంతరం వేసవి దృష్ట్యా ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ, ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ ఎంఆర్‌సి రెడ్డి, ఐఎన్‌టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, మెనేజర్ ఉదయ్ హరిజన్, సేఫ్టీ అధికారి కోటయ్య, ఫిట్ సెక్రటరీ డిటి.రావు, జి.వెంకటస్వామి తదితరులున్నారు.



## ఇద్దరికి వెలుగులు ప్రసాదించిన నేత్రదాత బైరీ శ్రీనివాస్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల గ్రామానికి చెందిన బైరి శ్రీనివాస్ (48) ప్రమాదంలో మరణించారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న తండ్రి కోల్పోయిన దు:ఖంలో ఉండి కూడా కుటుంబ సభ్యులు మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి ఆయన నేత్రాలను దానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి, దాత బావ మేరుగు సారంగపాణి, బావమరిది శ్రీనివాస్ ప్రమాదంలో మరణించగానే హఠాన్మారణం చెందిన బాధలో ఉన్న కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. ఎల్‌విపి టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో నేత్రదానం చేయించడాన్ని అభినందిస్తూ భార్య రజిత, కుమారులు వినోద్, సాయి, కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి. శ్రావణ్ కుమార్, జాతీయ కార్యదర్శి లింగమూర్తి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ప్రతినిధులు సానా రామకృష్ణారెడ్డి, నూక రమేష్, చంద్రమౌళి, జిల్లా అధ్యక్షులు ఆరెపల్లి రాజమొగిళి, భీమనపల్లి పృథ్వీరాజ్, క్యాతం మల్లేశం, శారద, లయన్ శశికళ, తానిపర్తి విజయ లక్ష్మి, బేణిగోపాల్ త్రివేది తదితరులు అభినందించారు.

## ఎడమ కాలువకు నీటి విడుదల

నాగార్జునసాగర్, ఏప్రిల్ 1,(ప్రభాతవార్త:

నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుండి త్రాగునీటి అవసరాల కొరకు 1000 క్యూసెక్కుల నీటిని డ్యామ్ అధికారులు సోమవారం విడుదల చేశారు. 1000 క్యూసెక్కుల నుండి 2500 క్యూసెక్కుల వరకు పెంచనున్నట్లు తెలిపారు. నీటిని వృధా చేయకుండా త్రాగునీటి అవసరాల కొరకు మాత్రమే వినియోగించుకోవాలని అధికారులు కోరారు.

## మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**
పట్టణంలోని 9వార్డు రెండవ బైపాస్‌లోని ఎద్దుగుట్ట మల్లికార్జున స్వామి దేవాలయంలో స్వామి వారి కళ్యాణ్యం అంగరంగా వైభవంగా అలయ కమిటి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి కళ్యాణ మహోత్స వంలో మున్సి పల్ చైర్‌పర్స న్ జిందం కళా పాల్గోని ,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సి లర్ లింగంపల్లి సత్యనారయణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్డగట్ల మురళి, దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలోని 14 వార్డు 100శాతం ఆస్థి పన్ను పూర్తి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**
సిరిసిల్ల పట్టణం అస్థి పన్నును 14 వార్డు ఆపీసర్ రమేష్ అధ్వర్యంలో పూర్తి చేసినట్లు వార్డు కౌన్సి లర్ అడ్డగట్ల మాదవి తెలిపారు. వార్డులో పన్నులో వంద శాతం పూర్తి చేసినందుకు చైర్‌పర్స న్ రమేష్ అభినందించారు. అడ్డగట్ట మురళి, బోడ రవి, నాయకులు తదితరులు ఉన్నారు.

## కేటీఆర్‌తోనే సిరిసిల్ల అభివృద్ధి చెందింది: విఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న

- కేటీఆర్‌పై కేకే చేసిన వ్యాఖ్యలను ఖండించిన బిఆర్ఎస్ నేతలు



**తంగళ్ళపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:-**
కేటీఆర్‌తోనే సిరిసిల్ల అభివృద్ధి చెందిందని బిఆర్ఎస్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు రాజన్న, ఎంపీపీ పడగల మానసలు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆదివారం రోజున కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కేటీఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి నోచుకోక ఎడారిగా ఉన్న సిరిసిల్ల ప్రాంతాన్ని పది సంవత్స రాల బిఆర్ఎస్ పాలనలో విద్య, వైద్యం, సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలను, మాజీ మంత్రి కేటీఆర్ అమలు పరిచి అభివృద్ధి చేసిన నాయకునిపై అనుబిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇక్కడి ప్రజలు ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా కేటీఆర్ ఐదవ సారి గెలిచిన విషయాన్ని గమనించాలన్నారు. మరోసారి మా నాయకునిపై లేనిపోని ఆరోపనలు చేస్తే ప్రజాక్షేత్రంలో ప్రజలే నిలదీస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, మాజీ మండల ఫోరం సర్పంచ్ వేణుగోపాలరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్ రెడ్డి, పూసపెల్లి సరస్వతి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ సద్దరోజా, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి, ఎంపీటీసి దుర్గాప్రసాద్, కోడం సంధ్యారాని, బిఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ కి వాలీబాల్ క్రీడాకారుల సన్మానం



**రామగిరి-ప్రభాతవార్త**
రామగిరి ఎస్సై గా పని చేసి బదిలీపై వెళ్ళిన కటికె రవిప్రసాద్ ను సామవారం వాలీబాల్ క్రీడాకారులు శాలువాతో సన్మానం చేశారు. ప్రతి రోజు సెంటినరి కాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఎస్.ఐ రవిప్రసాద్ రన్నింగ్ చేస్తూ ఉంటాడు. ఈ క్రమంలో గోదావరిఖని కి బదిలీపై వెళ్ళడం జరిగింది. ఆయనను క్రీడాకారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఎంపీల సంఘం అద్యక్షుడు బొద్దుల జగన్, పీవీ రావు, రవిందర్, శ్రీకాంత్, ప్రదీప్, శ్యామ్, చక్రి, రాము, రాజశేఖర్, ప్రణయ్, బ్రహ్మం పాల్గొన్నారు.

## వికాస్ డిగ్రీ, పిజీ కళాశాలలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం

- డాన్స్‌లతో అదరగొట్టిన విద్యార్థినీ, విద్యార్థులు



**సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 01, ప్రభాతవార్త :**
విద్యార్థినీ, విద్యార్థులు డాన్స్‌లతో అదరగొట్టారు. సిరిసిల్ల పట్టణంలోని వికాస్ డిగ్రీ అండ్ పిజీ కళాశాల ఆద్వర్యంలో నిర్వహించిన వీడ్కోలు



కార్యక్రమం ఘనంగా జరిగింది. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు అలరించాయి. విద్యార్థుల కోలహాలల మద్య అత్యంత ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల నిర్వహకులు దిడ్డి శ్రీనివాస్, గుగ్గిళ్ల జగన్ గౌడ్‌లు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదువుతూ ఉత్తమ పలితాలు అందిస్తూ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కళాశాలలో పని చేస్తున్న లెక్చరర్‌లకు నిర్వహకులు హెల్మెట్‌లు అందించారు. విద్యార్థులు కూడ తప్పని సరిగా హెల్మెట్ దరించి ప్రాణాలను కాపాడుకోవాలని నిర్వహకులు కోరారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బండిని కలిసిన రామన్నపల్లే గ్రామ రైల్వే భూనిర్వాసితులు

**తంగళ్ళపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:-**
రైల్వేలైన్‌లో తమ భూములు కోల్పోతున్నమని ఇప్పటికీ నష్టపరిహారం చెల్లించలేదని ఎంపీ బండి సంజయ్‌కి తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లె గ్రామానికి చెందన పలువురు గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తమ సమస్యకు పరిష్కారం చూపాలని గ్రామస్తులు ఎంపీకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ ఆసాని రామలింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి కలికోట చరణ్, మండల ఉపాధ్యక్షుడు ఇటుకల మహేందర్, కిసాన్ మోర్చా అద్యక్షుడు జంగం కిషన్, బీజేవైఎం మండల అద్యక్షుడు వినయ్, సీనియర్ నాయకులు జూకంటి అఖిల్, కన్నె అరుణ్, నక్క అశోక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న సిరిసిల్ల వార్త

**సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీరన్నపల్లి, గంభీరావుపేట**

## రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని బిజేపి వినతి



**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**
రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తిమ్మాపూర్ మండల బిజేపి అద్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారీ ఆద్వర్యంలో మండల బిజేపి నాయకులు సోమవారం తహసీల్దార్ కార్యలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాని కోరుతూ రాష్ట్ర బిజేపి పిలుపు మేరకు నిర్వహించిన కార్యక్రమంలో మండల బిజేపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుగుర్తి జగదీశ్వరా చారీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాల్గు నెలలు గడుస్తున్నా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. రెండు లక్షల ఋణ మాఫీతో పాటుగా, రైతు పెట్టుబడి సహాయం, వరి పంటకు 500 బోనస్ లాంటీహామీలనువెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఆద్వర్యంలో రైతుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ కరీంనగర్ కలెక్టరేట్ ఎదురుగా మంగళవారం జరిగే రైతు దీక్షలో రైతులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఎడ్ల జోగిరెడ్డి, ఉప అద్యక్షులు పబ్బ తిరుపతి, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, ఎల్కపల్లి స్వామీ, పాశం రాఘవరెడ్డి, కందిరాజేందర్ రెడ్డి, యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు...

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీచైర్మన్



**రామగిరి-ప్రభాతవార్త**
అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన బుర్ర నాగమల్లు కుటుంబ సభ్యులను సోమవారం జడ్పీచైర్మన్ పుట్ట మధూకర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరామర్శించారు. రామగిరి మండలం వెంకట్రావ్‌పల్లి కి చెందిన బుర్ర ముత్యాలు, ఎల్లా గౌడ్ ల తండ్రి నాగమల్లు తమ స్వగ్రామం కాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లిలో నివాసం ఉంటుండగా అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట ఓదెల జెడ్పీటీసి గంట రాములు, కమాన్‌పూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, రాజసంపత్, భాస్కర్, రాజన్న తదితరులు పాల్గన్నారు.


# సింగరేణిలోనే అత్యధికంగా మార్చి నెలలో ఆర్జీ 1 నుంచి 150శాతం బొగ్గు ఉత్పత్తి

- 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఏరియా నుంచి 103శాతం బొగ్గు ఉత్పత్తి చేశాం
- 70 మిలియన్లుగా అనుకున్న లక్ష్యాన్ని సాధించిన సింగరేణి
- ఉద్యోగులకు, అధికారులకు అభినందనలు తెలిపిన జీఎం చింతల శ్రీనివాస్




**గోదావరిఖని, ప్రభాతవార్త:** 2023-24 ఆర్థిక సంవత్సరం ముగింపు మాసం మార్చిలో సింగరేణిలోనే అత్యధికంగా ఆర్జీ 1 నుంచి 4,01,300 టన్నులకు గాను 6,01,779 టన్నులతో 150శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎం చింతల శ్రీనివాస్ ఒక ప్రకటనలో వెల్లడించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి ఆర్జీ 1 నుంచి 43,80,000 టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 44,95,256 టన్నులతో 103శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు ఆయన తెలిపారు. 70 మిలియన్ టన్నులతో వంద శాతం బొగ్గు ఉత్పత్తి సాధించిన సింగరేణి... 2023-24 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి సంస్థ నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నులను సాధించిన వంద శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు వెల్లడించారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 డివిజన్లలో నాలుగు డివిజన్లు మినహా మిగతా అన్ని డివిజన్లలో వంద శాతంకు పైగా ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. డివిజన్ల వారిగా ఇల్లందులో 109.2శాతం, ఆర్జీ 3లో 107.5శాతం, కొత్తగూడెంలో 106.6శాతం, మణుగూరులో 106.2శాతం, బెల్లంపల్లిలో 102.7శాతం, ఆర్జీ 1లో 102.6శాతం, ఆర్జీ 2లో 102.1శాతం, మందమర్రిలో 91శాతం, శ్రీరాంపూర్‌లో 88.9శాతం, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్‌లో 85శాతం, భూపాలపల్లి ఏరియాలో 72.6శాతం బొగ్గు ఉత్పత్తి జరిగింది. లక్ష్య సాధనకు కృషి చేసిన ఉద్యోగులకు, అధికారులకు జీఎం అభినందనలు... సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో సిఅండ్ఎండి ఎన్.బలరాం ఆదేశాల మేరకు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనలో భాగంగా తిలక్‌నగర్ డౌన్‌లో సింగరేణి స్కూల్ పాత భవనాన్ని ఆధునీకరించి స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌ను త్వరలో ప్రారంభించుకోవడం జరుగుతుందని జీఎం తెలిపారు. తద్వారా ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు చక్కటి అవకాశం అవుతుందని, ఇందుకు సంబంధించి సిఅండ్ఎండి ఇటీవల రెండు సార్లు ఏర్పాటు పనులను ప్రత్యేకంగా పరిశీలించారని తెలిపారు. ఆర్జీ 1లో ఇప్పటి వరకు 1680 మంది ఉద్యోగుల మెడికల్ ఇన్‌వాలిడేషన్ అవగా, 1469 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా 131 మంది 25లక్షల చొప్పున లంసమ్ అమౌంట్ తీసుకోవడం జరిగిందని, 14 మంది ఎంఎంసి ద్వారా నెలకు 26వేల చొప్పున ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు ఆర్జీ 1 ఏరియాలో మొత్తం 1621 మందికి లబ్ది చేకూరటం జరిగిందని జీఎం తెలిపారు. సిపిఆర్ఎంఎస్ ద్వారా ఇప్పటి వరకు 5624 మందికి మెడికల్ కార్డులను పదవీ విరమణ పొందిన కార్మికులకు అందించడం జరిగిందని జీఎం తెలిపారు. వాటిలో 4856 మంది తమ కార్డులు రెన్యూవల్ చేసుకున్నారని, 768 మంది ఇంకా రెన్యూవల చేసుకోవాల్సి ఉందని అన్నారు. సింగరేణి కాలనీలకు శాశ్వత తాగునీరు అందించడంలో భాగంగా జిడికె 1, 3వ ఇంక్లయిన్ ఫ్యాన్ హౌస్ సమీపంలోని 35ఎంఎల్‌డి రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ప్లాంట్‌ల నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, 18 కోట్ల రూపాయల వ్యయంతో 35 ఎంఎల్‌డి రాపిడ్ ఫిల్టర్ ప్లాంట్‌ల నిర్మాణం చేయటం జరుగుతుందని, రానున్న సంవత్సర కాలంలో ఇది పూర్తి చేయబడుతుందని తెలిపారు. ఆర్జీ 1లో నూతనంగా నిర్మిస్తున్న 17 ఎంఎల్‌డి మురుగు నీటి శుద్ధి ప్లాంట్ సివేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ త్వరలో అందుబాటులోకి రానున్నదని, వివిధ కాలనీల నుంచి వచ్చిన మురుగు నీరు శుద్ధి చేసి వివిధ అవసరాలకు వినియోగించుకునేందుకు వీలుగా నీరు ఉపయోగపడుతుందని, ఆధునిక సాంకేతికత పద్ధతి ద్వారా మురుగునీటిని శుద్ధి నీరుగా మార్చి వివిధ అవసరాలకు ఉపయోగకరంగా మార్చటం జరుగుతుందని జీఎం తెలిపారు. సమష్టికృషితో ఆర్జీ 1 ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడం జరిగిందని, సహకరించిన అధికారులకు, సూపర్ వైజర్లకు, యూనియన్ నాయకులకు, ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఇదేస్ఫూర్తితో రాబోయే సంవత్సరం కంపెనీ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తిని కలిసికట్టుగా రక్షణతో ఉత్పత్తి చేసి కంపెనీ అభివృద్ధిలో అందరం భాగస్వామ్యులం కావాలని కోరారు.

## నేషనల్ మానిఫెస్టో కమిటీ చైర్మన్
# మంత్రి శ్రీధర్‌బాబుకు సన్మానం



**మంథని - ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ నేషనల్ మానిఫెస్టో కమిటి చైర్మన్‌గా నియమితులైన మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబును ఆదివారం పెద్దపల్లి జిల్లా సోషల్‌మీడియా ఇంఛార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్ సన్మానించారు. ఈ సందర్భంగా కరీంనగర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రికి కలిసి ఆయన సన్మానించారు. అసెంబ్లీ ఎన్నికల్లో టిపిసిసి ఎన్నికల మానిఫెస్టో కమిటి చైర్మన్‌గా ఉండి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకవచ్చిన మంత్రి శ్రీధర్‌బాబు నేషనల్ మానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఉండి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా మానిఫెస్టోను రూపొందిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పెళ్లిపత్రికపైన మోడీ, సంజయ్ ఫోటో
# ఓటేయాలని కోరుతున్న పెళ్లికొడుకు




**కొడిమ్యాల,ప్రభాతవార్త :** ప్రధానిమోడీ పైన ఉన్న అభిమానాన్ని నిరూపించుకున్నాడు ఆ యువకుడు అతని పెళ్లి పత్రికపైన మోడీ,బండి సంజయ్‌ల ఫోటోలు పత్రికపై ముద్రించి ఓటు వేరని బంధువులను కోరిన దృశ్యం.కొడిమ్యాల మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన కాశీరాం యాదవ్ నాలుగో తేదీన గురువారం రోజున వివాహం గలదు,మొదటి నుండి మోడీ,సంజయ్‌ల అభిమాని కావడంతో వచ్చేపార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి ప్రాథమిక మోడీని కరీంనగర్ ఎంపిగా సంజయ్‌ను గెలిపించాలని బంధువులను స్నేహితులను కోరుతూ ఈ పెళ్లి పత్రిక పైన మోడీ,సంజయ్ ఫోటోలను ముద్రించారు.ఈ సందర్భంగా స్థానికులు వెరైటీగా ఉన్న పెళ్లి పత్రిక స్వీకరిస్తూ కాశీరాంయాదవ్‌కు మోడీపైన ఉన్న అభిమానానికి ఆశ్చర్యపోతున్నారు.

# సింగరేణి ఆర్జీ 2లో 102శాతం బొగ్గు ఉత్పత్తి

- ఉత్పత్తి వివరాలను వెల్లడించిన జీఎం ఎల్వీ.సూర్యనారాయణ
- ఏరియా ఉద్యోగులకు జీఎం అభినందనలు



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** 2023-24 ఆర్థిక సంవత్సరంలో 96,50,000 టన్నులకు లక్ష్యానికి గాను 98,50,043 టన్నులతో 102శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని సింగరేణి ఆర్జీ 2 జీఎం ఎల్వీ.సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత, ఓవర్ బర్డెన్ వెలికి తీత, రవాణా వివరాలను తెలియజేస్తూ జీఎం ఎల్వీ.సూర్యనారాయణ ఒక ప్రకటన విడుదల చేశారు. ఓవర్ బర్డెన్ వెలికి తీతలో 6,89,90,000 క్యూబిక్ మీటర్లకు గాను 4,87,15,774 క్యూబిక్ మీటర్లు వెలికి తీయడం జరిగిందని పేర్కొన్నారు. ఆర్జీ 2 ఏరియా నుంచి రైలు, రోడ్డు మార్గం ద్వారా 92,07,281 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని తెలిపారు. ఉపరితల గనులకు ధీటుగా వకీలుపల్లి భూగర్భ గని కూడా 100శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినందుకు గని ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కంపెనీలోనే 3వ అత్యధిక ఉత్పత్తిని అందిస్తూ కంపెనీ పురోభివృద్ధికి కారణమవుతున్న ఆర్జీ 2 ఏరియాలో పని చేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగికి, సహకరించిన యూనియన్ నాయకులందరికీ జీఎం ఎల్వీ.సూర్యనారాయణ అభిందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ సింగరేణి సి అండ్ ఎండి ఎన్.బలరాం మార్గనిర్దేశంలో డైరెక్టర్ల పర్యవేక్షణలో యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని జీఎం పిలుపునిచ్చారు.

## 10వ తరగతి ఒకేషనల్ పరీక్షకు 821 మంది హాజరు

- డిఈఓ డి.మాధవి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** 10వ తరగతి ఒకేషనల్ పరీక్షకు 821 మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 9 పరీక్ష కేంద్రాలలో సోమవారం ఉదయం 9.30గంటల నుంచి 11.30గంటల వరకు నిర్వహించిన పదవ తరగతి ఒకేషనల్ పరీక్షలో 829 మంది విద్యార్థులకు గాను 821 మంది విద్యార్థులు హాజరు కాగా, 99.03శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. డిఈఓ ఒక పరీక్షా కేంద్రాన్ని, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం ఒక పరీక్షా కేంద్రాన్ని సందర్శించారని, మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, ఒకేషనల్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు డిఈవో ఆ ప్రకటనలో తెలిపారు.

# గారడీ మాటలకే ప్రభుత్వం పరిమితం

- రెండు లక్షల రుణమాఫీ ఎందుకు చేయలేదు
- వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వాలి
- పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 20 వేలు చెల్లించాలి
- నేతన్నల జీవితాలకు భద్రత లేకుండా చేసిన కేటీఆర్
- బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమ



**సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 01, ప్రభాతవార్త :** గారడీ మాటలకు ప్రభుత్వం పరిమితమయిందని ఇచ్చిన గ్యారంటీలకు గ్యారంటీ లేని పరిస్థితి తెలంగాణలో నెలకొందని బిజెపి అధికార ప్రతినిధి, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి రాణి రుద్రమ ఆరోపించారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పిలుపు మేరకు ప్రభుత్వం రైతులపై చూపుతున్న వివక్షను నిరసిస్తూ రాణి రుద్రమ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఏడాది కిందట, ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన తరువాత 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇంకా ఎవరన్న రుణాలు తీసుకోని వారుంటే తీసుకోవాలని చెప్పి అధికారంలోకి వచ్చి 120 రోజులు గడుస్తున్న రుణమాఫీ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ధాన్యానికి క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వలేదని వెంటనే ఎన్నికల సంఘానికి లేఖ రాసి రైతులకు బోనస్ చెల్లించేలా జీఓ జారీ చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ప్రస్తుతం తాలు, తరుగు లేకుండ ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు తాలు, తరుగు లేకుండ ధాన్యం కొనుగోలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, పది గ్రామాల తాలు, తరుగు తీసిన ఊరుకోమని రాణి రుద్రమ హెచ్చరించారు. రైతు భరోసా కింద రైతులకు 15 వేలు, కౌలు రైతులు, రైతు కూలీలకు డబ్బులు ఇస్తామని చెప్పారని ఇప్పటి వరకు ఆ హామీలను అమలు చేయడం లేదని మండిపడ్డారు. ఇటీవల వడగండ్ల వానలు, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరానికి 20 వేల పరిహారం చెల్లించాలని అలాగే ఎండిపోయిన పంట పొలాలకు కూడ నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అడ్రస్ గల్లంతు కాకుండ ఉండాలంటే గ్యారంటీలను అమలు చేయాలన్నారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కరీంనగర్‌లో మంగళవారం రైతుల కోసం దీక్ష చేపట్టారని ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆమె కోరారు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న కెటిఆర్ తాత్కాలికంగా బతుకమ్మ చీరల ఆర్డర్ ఇచ్చి మసిపూసి మాయ చేశాడని ఆరోపించారు. తాత్కాలిక ఆర్డర్‌లతో నేతన్నల జీవితాలకు భద్రత లేకుండ చేశాడని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఆర్‌విఎం ద్వారా పని కల్పిస్తుందని మరిన్ని కేంద్రానికి సంబంధించిన ప్రభుత్వ ఆర్డర్‌లను బండి సంజయ్‌తో కలిసి ఇప్పించేందుకు కృషి చేస్తామని రాణి రుద్రమ తెలిపారు. నేత కార్మికులకు బిజెపి అండగా ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్, నాయకులు గరిపెల్లి ప్రభాకర్, బర్కం లక్ష్మీ, బర్కం నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం చేయాడానికి గ్రీవెన్స్ డే

- జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎస్పి అఖిల్ మహజన్ అన్నారు. సోమవారం జిల్లా ఎస్పి కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో బాధితుల నుండి 15 పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. బాధితులకు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి న్యాయం చేయలని అన్నారు.భూతగదాల అస్తి తగాదాల విషయంలో చట్ట ప్రకారం నిబంధనలకు అనుగుణంగా బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలం దించాలని అన్నారు. ఫ్రెండ్లీ పోలీసు నిర్వహిస్తు అసాంఘిక శక్తుల నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూడాలని అన్నారు.



# ప్రతి గ్రామానికి త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపకల్పన చేయాలి

**త్రాగునీటి సరఫరా పరిశీలనకు ప్రత్యేక అధికారుల నియామకం**
**నాణ్యమైన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో మద్దతు ధరపై కొనుగోలు**
**పాఠశాలలో మౌళిక వసతుల పనులు సకాలంలో పూర్తి చేయాలి**
**ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ నియంత్రణకు చర్యలు చేపట్టాలి**
**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**







**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** త్రాగునీటి సరఫరా,ధాన్యం కొనుగోలు,పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనపై,వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పేర్కొన్నారు. రానున్న రెండు నెలల పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామానికి, జనావాసానికి త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పలు జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్రస్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళిక,ధాన్యం కొనుగోలు పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనపై,వడదెబ్బ,తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాపై,అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకొని సన్నద్ధంగా ఉండి,ప్రతి రోజు త్రాగునీటి సరఫరాను పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎక్కడ,ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా సజావుగా త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన పనులు పూర్తి చేశామని అన్నారు.త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించేందుకు మండల,గ్రామస్థాయిలలో ప్రత్యేక అధికారులను నియమించాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు.స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులతో రూపొందించిన ప్రత్యామ్నాయ వ్యవస్థలను వినియోగించుకుంటూ,గ్రామస్థాయిలో రానున్న రెండు నెలలకు త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని సిఎస్ సూచించారు.పట్టణాలలో,గ్రామాలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటి సరఫరా సప్లిమెంట్ చేయాలని సిఎస్ పేర్కొన్నారు.రానున్న రెండు నెలల పాటు క్షేత్ర స్థాయిలో త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని,రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రిజర్వాయర్లలో త్రాగునీటికి అవసరమైన మేర సమృద్ధిగా నీరు అందుబాటులో ఉందని,త్రాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షిస్తూ సక్రమంగా నిర్వహిస్తే ఎటువంటి త్రాగునీటి ఇబ్బందులు ఎదురుకావని సిఎస్ పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా వరికోతలు జరుగుతున్న నేపథ్యంలో అవసరమైన మేర ధాన్యం,కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని,కొనుగోలు కేంద్రంలేని కారణంగా రైతులు ప్రైవేట్ వ్యక్తులకు తక్కువ ధరకు ధాన్యం విక్రయిస్తున్నారనే మాట రావద్దని సిఎస్ స్పష్టం చేశారు.నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని ఈ అంశంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు.వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందేలా చూడాలని,క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, ఉపాది హామీ పనులకు ఉదయం పూట నిర్వహించాలని, కార్మికులకు నీరు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు.వడ గాలులు వీస్తున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని,అత్యవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని,బయటకు వస్తే అవసరమైన జాగ్రత్తలు పాటించాలని,వడ గాలులకు గురైన వ్యక్తులకు వెంటనే అవసరమైన ప్రథమ చికిత్స చేసి సమీప ఆసుపత్రికి తీసుకెళ్లాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపిడివో తహశీల్దార్ గ్రామ పంచాయతీ పాఠశాలలు ప్రజలకు మహిళా సంఘాల సమావేశాల్లో ఇంటింటికి తెలియజేసే విధంగా ఎండ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రచారం చేసి విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు.త్రాగునీటి సరఫరా అంశాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని జిల్లాలో సజావుగా త్రాగునీటి సరఫరా జరిగే విధంగా ఎప్పటికప్పుడు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.జిల్లాలో అన్ని కొనుగోలు కేంద్రాలను త్వరలో ప్రారంభించాలని తెలిపారు.ఆయా కేంద్రాల్లో త్రాగునీరు,ఓఆర్ఎస్ ప్యాకెట్స్ ఉంచాలని,ధాన్యం కొనుగోలు ధరలు,టోల్‌ఫ్రీ నెంబర్,తదితర విషయాలు తెలిసే విధంగా బ్యానర్లు ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు దివాకర్,పి.రాంబాబు,డిఆర్డీవో సంపత్‌రావు,డిఎంహెచ్‌వో శ్రీధర్,డిఈవో జగన్‌మోహన్‌రెడ్డి,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్‌రావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హతీరాం,డిపివో దేవరాజ్,జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరు రహమాన్, మిషన్ భగీరథ ఈఈ ఇంట్రా సతీష్,ఈఈ గ్రిడ్ శేఖర్,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**మెటుపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** ఈ సందర్భంగా ఎస్పీ మెటుపల్లి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బంది పని తీరు గురించి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల వివరాలను రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్‌ని సంప్రదించవచ్చునని అన్నారు. త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్లాగ్ మార్చ్, రూట్ మార్చ్‌లు నిర్వహించి ఓటర్లుకు భద్రతా భావాన్ని కలిగించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న నేరస్తులు, రౌడీ షీటర్ల వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు, అదికారులు, సిబ్బంది సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం అందించాలని సూచించారు. ప్రజలకు సైబర్ నేరాల పట్ల, సైబర్ నేరగాలు చూపే మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని తెలిపారు. గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లును సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి, ఓటర్లును ప్రభావితం చేసే ఎన్నికల నేరస్థులపై, రౌడీ షీటర్లపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలని, వారి కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఉమామహేశ్వర రావు, సిఐ నవీన్, ఎస్ఐ చిరంజీవి సిబ్బంది పాల్గొన్నారు.

## ఐకేపీ ధాన్య కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ రూ: 2203, కామన్ గ్రేడ్ 2183**

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండల కేంద్రంలో టీ సెర్ఫ్ ఐకేపీ ఆధ్వర్యంలో సోమవారం రోజున వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సంఘం అధ్యక్షురాలు, ఏపీఎం, రెవెన్యూ ఆర్ఐలు కలిసి ప్రారంభించినట్లు నిర్వహకులు తెలిపారు. ఏపీఎం మాట్లాడుతూ ధాన్యం ఆరబెట్టి, తాలు లేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించి మద్దతు ధర ఏ గ్రేడ్ రూ: 2203కాగా కామన్ గ్రేడ్ ధర రూ: 2183గా పొందాలని సూచించారు. ధాన్యంతో బాటు రైతు వివరాలు, బ్యాంకు ఖాతా, ఫోన్ నెంబర్ వంటివి కేంద్రంలో ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మట్టెల సంపత్, రెవెన్యు ఆర్ఐ శైలజ, గ్రామ సంఘం అధ్యక్షురాలు పోలోజు చైతన్య, సీసీలు వెంకటమల్లయ్య, సత్యనారాయణ, కమిటీ సభ్యులు, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు. ధాన్యాన్ని కేంద్రానికి తీసుకు వచ్చే రైతుల కోసం వేసవి కాలం దృష్ట్యా త్రాగునీటిని, చలువ పందిల్లను ఏర్పాటుచేయాలని కేంద్ర నిర్వాహకులను రైతులు కోరుతున్నారు.



# కరీంనగర్ వార్త

## పక్కాగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**- ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు నిర్వహించిన శిక్షణ, అవగాహనలో కలెక్టర్**




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో పండించిన ప్రతి నాణ్యమైన గింజను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ జివి.శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు నిర్వహించిన శిక్షణ, అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా జరగాలని, జిల్లాలో దాదాపు మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 305 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్యాడీ క్లీనర్లు పెట్టకపోయిన, వాటిని సరిగ్గా వినియోగించకపోయిన, రైస్ మిల్లుల వద్ద కోత పెట్టిన, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ట్రక్ షీట్ జారీ చేయకపోయిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మొదటి రోజు నుంచి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి ఎ.ప్రేమ్‌కుమార్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మెనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

**- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రామకృష్ణారెడ్డి - నయాబ్ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత**

**మానకొండూర్, ప్రభాతవార్త :** రైతాంగ సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, మండల ఇంచార్జ్ ఎ.రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మానకొండూర్ మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేసి నాయాబ్ తహసీల్దార్ సమ్మయ్యకు వినతి పత్రం అందజేశారు. బీజేపీ నాయకులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర లేక పంటలు ఎండిపోయాయాని, అంతేకాకుండా ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంటలు నేలపాలై రైతులకు తీవ్ర నష్టం చేకూరిన ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఎకరాకు రూ.10వేలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రైతులను మోసం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ రైతు భరోసా రైతులతో పాటు కౌలు రైతులకు ఎకరాకు రూ.15వేలు, భూమిలేని వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, రైతులకు రూ.2లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు కమీషన్‌ను ఏర్పాటుచేసి, సమగ్ర పంటల భీమాను అమలుచేసి రైతులతోపాటు రైతు కూలీలు, భూమిలేని రైతులకు సైతం భీమా పథకాన్ని వర్తింపచేయాలన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. మండల నాయకులు ప్రవీణ్, లక్ష్మణాచారి, మండల ప్రధాన కార్యదర్శి కత్తి ప్రభాకర్‌గౌడ్, కంది రాజిరెడ్డి, సోన్నాకుల శ్రీనివాస్, కోశాధికారి మీసా రమణయ్య, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మార్కొండ రమేష్, ప్రధాన కార్యదర్శి గాడిచర్ల భూమయ్య, బీజేవైఎం మండల అధ్యక్షుడు భాషబోయిన ప్రదీప్‌యాదవ్, ఉపాధ్యక్షుడు కొండ్ర వరప్రసాద్, కాల్వ సాయికుమార్, ఆరెపల్లి సునంద్, వంగల విష్ణువర్ధన్, సింగారపు కుమారస్వామి, మీస రాజేష్ పాల్గొన్నారు.



# తెలంగాణ జానపద సంపద.. ముందుతరాలకు అందించడమే మా లక్ష్యం

## జిల్లా అధ్యక్షురాలు తాళ్లపెల్లి సంధ్య..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

భారతదేశం వివిధ భాషలు, వివిధ కళాసంస్కృతులకు పుట్టినిల్లు అని, అందులో దేహానికి ముఖవర్చసులాగా, తెలంగాణ ప్రాంతంలోని జానపద కళాసంపద వేలాది సంవత్సరాలుగా కొనసాగుతున్నదని, తెలంగాణ భాష, యాస.. సంస్కృతి, నడి.. నుడి.. ఆహారపు అలవాట్లు, పండుగలు, పర్వదినాలు, ఆచార వ్యవహారాలు, దేశానికే గర్వకారణంగా కొనసాగుతున్నాయని, ఈ కళా సంపదను రానున్న ముందు తరాలకు అందించవల్సిన బాధ్యత మనందరిపై ఉందని జానపద వృత్తి కళాకారుల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు తాళ్లపెల్లి సంధ్య అన్నారు. మరుగున పడిపోతున్న తెలంగాణ కళా సంపదలు డప్పు, డోలు, బోనాలు, కొలాటం, ఒగ్గు కథలు, చిరుతల రామాయణం, హరికథలు ఇతర అన్ని వృత్తుల కళాకారుల సంపదను కంటికిరెప్పలా కాపాడాలని, అప్పుడే తెలంగాణ రాష్ట్రానికి భారతదేశంతో పాటు ప్రపంచ దేశాలలో ఒక ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. గత 20సంవత్సరాలుగా కరీంనగర్ జిల్లాలో జానపద కళాకారులను మండలాల వారిగా, గ్రామాల వారిగా, స్త్రీ, పురుషులను ఐక్యం చేసి అంతరించిపోతున్న కొన్ని కళాలకు పునర్జివనం పోస్తున్నామని సంధ్య అన్నారు. కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని వేములావాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం, ధర్మపురి శ్రీ లక్ష్మినర్సింహా స్వామి దేవాలయం, తిరుమల, తిరుపతి బ్రహ్మోత్సవాలలో సైతం కరీంనగర్ నుండి వివిధ కళారంగాలలో ప్రావిన్యం కల్గిన కళాకారులం ప్రతియేట 300-500 మంది వరకు కార్యక్రమాలలో పాలుపంచుకుంటున్నామని సంధ్య తెలిపారు.

ఎన్నికల సందర్భాలలో ఇతరత్ర ప్రత్యేక కార్యక్రమాలలో తమ కళాబృందాలకు ఉపాధి లభిస్తున్నది కానీ, ప్రభుత్వ పరంగా గ్రామీణ జానపద కళాకారులకు ఆదారణ కరువైందని సంధ్య ఆవేదన వ్యక్తం చేసారు. ఒక్క కరీంనగర్ పాత జిల్లా పరిధిలోనే స్త్రీలు, పురుషులు, వివిధ కళారంగాలకు చెందిన కళాకారులు 3000మంది పైచిలుకు కళాకారులు

ఉన్నారని సంధ్య తెలిపారు. ఇప్పటి వరకు వేల సంఖ్యలో తమ కళాబృందాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలలో తెలంగాణ సాంస్కృతిక కళా నైపుణ్యాలను ఇతర చోట్ల ప్రదర్శించి, అవార్డులు, రివార్డులు పొందామని సంతృప్తి చెందారు. తెలంగాణ రాష్ట్ర



ఆవిర్భావించిన తర్వాత బతుకమ్మ పండుగకు తమ కళాబృందం ఎంతగానో కళాప్రదర్శనలు ఇచ్చి ప్రాచుర్యం కల్పించడం జరిగిందన్నారు. కరీంనగర్ జిల్లా పరిధిలో తమ కళాబృందానికి కేంద్ర మంత్రివర్యులు జి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్‌లు తమ

కళాబృందాలకు కొంత మేరకు చేయుతనిచ్చారన్నారు. జిల్లా వ్యాప్తంగా వేలాది మంది కళాకారులు తెలంగాణ జానపద కళలను సజీవంగా కాపాడుతున్నారని, అందులో అనేక మంది గర్భదరిద్రులుగా కుటుంబాలను ఈదుకోస్తున్నారని సంధ్య ఆవేదన వ్యక్తం చేసారు. అలాంటి వారికోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జానపద కళాకారులకు ప్రభుత్వం చేయూతనిచ్చి నివేశస్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర ఉపాధి అవకాశాలు కల్పించాలని జిల్లా అధ్యక్షురాలు సంధ్య రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఇంత కాలంగా కళాకారులం ప్రశంసలు, సన్మానాలు, సత్కరాలు, చప్పట్లు వాటితోనే కడుపు నింపుకున్నామని, ఇక రానున్న రోజులు చప్పట్లతో కడుపునింపుకునే అవకాశం కనిపించడంలేదని సంధ్య బావోద్వేగానికి గురైయ్యారు. జిల్లాలో అనేక కులాలకు, మతాలకు చెందిన కళాకారులు కులమతాలకు అతీతంగా జానపద కళాసంపదను జాతీయ సంపదగా కాపాడుతున్నామని, ముందుతరాల వారికి తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడి వారికి ఇవ్వడమే తమ కళాకారుల లక్ష్యమని తాళ్లపెల్లి సంధ్య తేల్చిచెప్పారు.

# రైతాంగ సమస్యలను వెంటనే తీర్చాలి.. బిజెపి నాయకులు

జమ్మికుంట, ప్రభాత వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి అయినప్పటికి రైతాంగానికి ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిజెపి జమ్మికుంట మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇప్పుడు వచ్చే యాసంగి పంటకు మద్దతు రేటుతో పాటు బోనస్ కూడా ఇవ్వాలని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే మాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌలు రైతులను గుర్తించి ఎకరాన రూ. 15వేలు ఇవ్వాలని, పంట కొనుగోలు విషయంలో ఎలాంటి కోతలు లేకుండా కొనుగోలు చేయాలని కోరారు. పంట భీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని, ఇంకా అనేక రైతాంగ సమస్యల పైన జమ్మికుంట మండల తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల



రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శులు పుల్లూరు ఈశ్వర్, రామిడి సురేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పైండ్ల మోహన్ రెడ్డి, ఠాగూర్ రాజేష్, పల్లపు రవి, మోడం రాజు, ఇటుకాల స్వరూప, నాయకులు గాజుల తిరుపతి, గణేష్, సదానందం, కట్కూరి ఉమారెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలపై వినతి పత్రం అందజేత

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల వ్యాప్తంగా రైతులు పడుతున్న గోస కమలాపూర్ మండల తహశీల్దార్ ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని బిజెపి కమలాపూర్ మండల శాఖ పక్షాన మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి తహశీల్దార్ కార్యాలయంలో మండల ప్లానింగ్ అండ్ స్టాటస్టికల్ ఆఫీసర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు పదివేల సాయం చేస్తానన్న ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రైతులకు సహాయం చేయకుండా మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు, కౌలు రైతులకు 15వేల రూపాయల చొప్పున రైతుబంధు అందిస్తామని మాట తప్పిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర 500 రూపాయల బోనస్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. వెంటనే ఐకెపి సెంటర్లను తెరిచి చివరి గింజ వరకు తరుగు లేకుండా కొనుగోలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలిపారు. అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ కింద రూ. 2లక్షలు చేస్తామని హామీ ఇచ్చారని కానీ ఇప్పటి వరకు చేయలేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్



బాబు, మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు ర్యాకం శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు భోగి బిక్షపతి, పంజాల సారయ్య, మండల కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పెండ్యాల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# చలివేంద్రం ప్రారంభం

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో త్రినేత్ర వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఇతర ప్రాంతాల నుంచి కమలాపూర్ కు అవసరాల నిమిత్తం వచ్చే ప్రజల దప్పిక తీర్చేందుకు చలివేంద్రాన్ని బస్టాండ్ ప్రాంతంలో త్రినేత్ర వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆది చరణ్, అజయ్ కుమార్, అరుణ్, దిలీప్, దినేష్, కళ్యాణ్, నాగరాజు, నిఖిల్, నిత్యానంద సాయి, రాజేష్, రంజీత్, సాయి కృష్ణ, సాయిరాం, శివతేజ, శ్రీధర్, శ్రీకాంత్, సురేష్, వంశీ, వెంకట రమణ, విజ్ఞాన్, వినయ్, రాజ్ కుమార్, రవిచంద్రలు పాల్గొన్నారు

# కూచిపూడి నాట్యంలో చిన్నారి అద్విక ప్రతిభ

కమలాపూర్, ప్రభాత వార్త:



హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం అంబాల గ్రామానికి చెందిన శ్వేత సాగర్ ల కూతురు అద్విక కూచిపూడి నాట్యం చేసి ప్రతిభ కనబరిచింది. భువనగిరిలో నూతనంగా నిర్మించిన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రారంభోత్సవంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన నృత్య పుష్పాంజలి కార్యక్రమంలో అద్విక, శ్రీ శివ సాయి కూచిపూడి కళాబృందం ప్రిన్సిపల్ దేవులపల్లి శ్రీవిద్య శిష్య బృందంచే కూచిపూడి, భారతనాట్యంలో ప్రతిభ కనబరిచింది. ప్రతిభ కనబరిచిన చిన్నారి అద్విక ను దేవస్థానం యాజమాన్యం కమిటి వారు మెమోంటోతో ఘనంగా సత్కరించారు. చిన్నారి అద్వికను తల్లిదండ్రులు శ్వేత సాగర్ లు అభినందించారు. అదే విధంగా దేవస్థానం యాజమాన్యం వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# వైభవంగా రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట..

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామంలో సోమవారం రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగింది. రెండు రోజుల నుండి జరుగుతున్న ప్రతిష్ట మహోత్సవానికి విగ్రహ దాత, ఆ గ్రామ వాసి మండల పరిషత్ అధ్యక్షురాలు ముసిపట్ల రేణుక, మాజీ సర్పంచ్ గాలేటి జ్యోతి సురేందర్ రెడ్డి, గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ సంఘం అధ్యక్షులు పూదరి వీరేశంలు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు జరిగిన ప్రతిష్ట ఉత్సవ పూజల్లో పాల్గొనగా వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రతిష్ట వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ నల్ల తిరుపతి రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ నల్ల కొండాల్ రెడ్డి, వరుణ్, సీడ్ ఆర్గనైజర్ ఎడ్ల రవీందర్ రెడ్డి తోపాటు గౌడ కులస్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం రామన్నపేట గ్రామం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఎర్ర మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్‌ను సోమవారం పట్టుకున్నట్లు చందుర్తి ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన పల్ల మహేష్ జాన్ డియర్ ట్రాక్టర్‌లో ఎర్ర మట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ట్రాక్టర్‌పై కేసు నమోదు చేసి, చర్యల నిమిత్తం తహశీల్దార్ కార్యాలయంకు పంపినట్లు తెలిపారు.

## రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



వేములవాడ, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు సంతోష్ అన్నారు. వేములవాడ రెవెన్యూ అధికారులకు సోమవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు గడిచినా ఎలాంటి హామీలను నెరవేర్చలేదని అన్నారు. అకాల వర్షాలతో దెబ్బ తిన్న పంటలకు ఎకరాకు 10వేలు, పంటల ధరపై 500ల బోనస్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు రైతు రుణ మాఫీ చేయలేదని ఎద్దేవ చేశారు. మంగళవారం బండి సంజయ్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో చేపట్టే రైతు దీక్షలో రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వివేక్ రెడ్డి, గుడిసె మనోజ్, బిల్లా కృష్ణ, మెరుగు లక్ష్మణ్, అన్నం నర్సయ్య, లక్ష్మి రాజం, కోల మారుతి, సగ్గు రాహుల్, అశోక్, సాయి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు



వేములవాడ, ప్రభాతవార్త.

ప్రముక పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి తలనీలాలు, నిలువెత్తు బంగారం, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని తరించారు. స్వామివారి దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## అక్రమంగా కూల్చిన ప్రహారీని పునర్నిర్మించిన సింగరేణి అధికారులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1లోని బస్టాండ్ కాలనీలో క్వార్టర్స్‌కు పక్కన ఉన్న సరెండర్ ల్యాండ్‌లో ఆక్రమ ఐదారుడు ఇల్లు నిర్మించి, దానిని కమర్షియల్ భవనంగా మార్చి కాలనీలోపల నుంచి రోడ్డు ఉండగా, సింగరేణి కాంపౌండ్ వాల్‌ను అక్రమంగా కూలగొట్టి ఫుట్ పాత్‌ను ఆక్రమించి మెట్లు కట్టాడు. వెంటనే సింగరేణి యాజమాన్యం స్పందించి తిరిగి గోడను పునర్ నిర ఇమంచి, ఆక్రమణదారుడిపై పోలీసు కేసు నమోదు చేశారు. ఈసందర్భంగా ఎవరైనా సరే అక్రమంగా కంపెనీ ఆస్తులను ధ్వంసం చేసిన, కంపెనీ స్థలాలను ఆక్రమించిన కంపెనీ పరంగా చట్టపరమైన చర్యలను తీసుకుంటామని ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్‌ను కలిసిన జిల్లా ప్రధాన కార్యదర్శి

తంగళ్ళపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:-



తెలంగాణ రాష్ట్ర ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్ మర్యాద పూర్వకంగా హైదరాబాదులోని గాంధీ భవనములో కలిశారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్లకు సంబంధించి ఫిషరిష్ కార్పొరేషన్ అభివృద్ధిపై చర్చించడం జరిగిందన్నారు.

## ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని తహాశీల్దార్‌కు వినతి



తంగళ్ళపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:-

ప్రభుత్వం రైతులను వెంటనే ఆదుకోవాలని బిజెపి మండల అద్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు అన్నారు. ఈ మేరకు తంగళ్ళపల్లి మండల తహాశీల్ధార్‌కు రైతులు పడుతున్న కష్టాలపై మండల బిజెపి నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం హామీ ఇచ్చిన 2 లక్షల రుణమాఫీ తక్షణమే ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు 20 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి అని తెలిపారు. రైతు భరోసా కింద ఎకరానికి 15,000 రూపాయలు అలాగే వరి పంటకు 500 రూపాయలు బోనస్ ఇస్తానని ఇప్పటివరకు అమలు చేయలేదు అని అన్నారు. ఐకెపి సెంటర్లు ఏర్పాటు చేసి తరుగు లేకుండా కొనుగోలు చేయాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## తహాశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి: రైతు కొమరయ్య

ముత్తారం, ప్రభాతవార్త.



తనకు తెలియకుండా ఇతర వ్యక్తికి తన భూమిని పట్టా చేసిన తహాశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన తీర్థాల కొంరయ్య ముత్తారం ప్రెస్‌క్లబ్‌లో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్‌ను కోరారు. గతంలో ముత్తారం తహాశీల్దార్‌గా పని చేసిన తహాశీల్దార్ పుష్పలత తన కుమారుని పేరు మీద ఉన్న ఒక ఎకరం నాలుగు గుంటల భూమిని తనకు తెలియకుండా ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన ఒక మహిళకు అక్రమంగా, అన్యాయంగా పట్టా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ పట్టాను రద్దు చేసి, తన కుమారుని పేరు మీద పట్టాను చేయాలని ఐదు సంవత్సరాలుగా తహాశీల్దార్, కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగి అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేపట్టి తనకు న్యాయం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## ఎంఆర్‌పిఎస్‌లో నూతన నియామకాలు



పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఎంఆర్‌పిఎస్ టిఎస్ రాష్ట్ర కమిటీ సమావేశం హైదరాబాద్‌లో రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య అధ్యక్షతన నిర్వహించారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన పలువురు సీనియర్ నాయకులను రాష్ట్ర, జిల్లా కమిటీల్లో నియామకం చేశారు. ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కన్నూరి బాబు, పెద్దపల్లి జిల్లా ఇన్‌ఛార్జిగా కొట్టెపల్లి దుర్గాప్రసాద్, మంథని నియోజక వర్గ ఇన్‌ఛార్జిగా కొయ్యల మొండిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య ప్రకటించారు. సోమవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతనంగా నియమించబడ్డ వారికి రాష్ట్ర అధ్యక్షుడు పాపయ్య నియామక పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు అధ్యక్షుడు పెరుక నవీన్ మాదిగ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి,

## మదర్ థెరిస్సా కళాశాలలో ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ ట్రైనింగ్ ప్రారంభం



పెద్దపల్లి, ప్రభాతవార్త.

మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ వారిచే టాస్క్ వారి ఆధ్వర్యంలో స్థానిక మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ అనే అంశంపై మూడు రోజుల పాటు జరిగే ట్రెనింగ్ ప్రోగ్రాంను కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా టాస్క్ రీజనల్ మెనేజర్ గంగా ప్రసాద్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు నూతన మెళకువలను నేర్చుకునేందుకు వీలుగా అన్ని రకాల ల్యాబ్ సౌకర్యాలు కల్పించబడ్డాయని ప్రశ్నించారు. మహేంద్ర ప్రైడ్ ట్రైనర్ అమూల్య మాట్లాడుతూ విద్యార్థులు అత్యంత క్రమశిక్షణ, అంకితభావంతో ఉండటం కళాశాల యొక్క విలువలకు నిదర్శనమని అన్నారు. కళాశాల డైరెక్టర్ ఎ.నవత మాట్లాడుతూ ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ అనేది ఉద్యోగ సాధనలో అత్యంత ముఖ్యమైందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ అనేది చాలా విశిష్టమైన సంస్థ అని, వారు తమ కాలేజీని ఎంపిక చేయడం, తమ విద్యార్థులకు ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ అనే అంశంపై ట్రైనింగ్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో అకౌంట్స్ అధికారి పి.పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కరాటే విజేతలకు సర్టిఫికేట్ల ప్రదానం



పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి ఆదర్శ యుపిఎస్ పాఠశాలలో బిఎంఆర్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర స్థాయి బెల్ట్ గ్రౌండింగ్ పోటీలు నిర్వహించారు. 4 జిల్లాల నుంచి 150 మంది విద్యార్థులు పోటీలో పాల్గొనగా 50 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు అకాడమీ డైరెక్టర్ బండారి సంతోష్ తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేసి, సర్టిఫికేట్లు అందజేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ చిప్ప భాస్కర్, మాజీ సర్పంచ్ కాంపల్లి రఘు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే అకాడమీ ప్రధానకార్యదర్శి కర్రె వెంకటేష్, జాయింట్ సెక్రటరీ రాము, లక్ష్మణ్, పెద్దపల్లి, వరంగల్, హన్మకొండ, మంచిర్యాల కోచ్‌లు రణదీప్, గణేష్, విజయ్, అభిలాష్, అభిషేక్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి బీసీ కీలక నేత

### మారుతున్న రాజకీయ పరిణామాలు

### పార్టీలోకి రావాలని హన్మాండ్లు దంపతులకు కెకె ఆహ్వానం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండడంతో రాజకీయ పరిణామాలు శర వేగంగా మారుతున్నాయి. మాజీ మంత్రి కేటీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా పేరున్న సిరిసిల్ల నియోజకవర్గంలోని గంభీరావుపేట మండలం శ్రీగాధ గ్రామానికి చెందిన నియోజకవర్గ బీసీ కీలక నేత పర్శ హన్మాండ్లు కాంగ్రెస్ గూటికి చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. హన్మాండ్ల దంపతులతో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి సంప్రదింపులు జరుపుతున్నారు. కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఇంటికి వెళ్లి వారిని ఆహ్వానించినట్లు సమాచారం. రాజన్న సిరిసిల్ల జిల్లాలో బీసీ ఉద్యమ కారుడిగా, ముదిరాజ్ సామాజిక వర్గం నాయకుడిగా జిల్లా వ్యాప్తంగా బలమైన నేతగా పేరున్న పర్శ హన్మాండ్లు దంపతులతో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి సంప్రదింపులు జరుపడం చర్చనీయంగా మారింది. బీసీ ఉద్యమకారుడిగా మూడు దశబ్దాలుగా పర్శ హన్మాండ్లు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలపై పోరాడుతున్న నాయకులుగా మంచి పేరు సంపాదించారు. ప్రజా సమస్యలపై పోరాడి రెండు సార్లు జైలు కూడా వెళ్లారు. పర్శ హన్మాండ్ల భార్య పర్శ స్నేహలత గతంలో శ్రీగాధ సర్పంచ్‌గా పనిచేసి, ప్రస్తుతం కోళ్లమద్ది ఎంపీటీసీగా కొనసాగుతున్నారు. హన్మాండ్లు 2014లో కాంగ్రెస్ భిఫాంపై గంభీరావుపేట జడ్పీటీసీగా పోటీ చేసి 10వేల ఓట్లు సాధించి స్వల్ప మెజార్టీతో ఓటమి చెందారు. తదానంతరం బీఆర్ఎస్



పార్టీలో చేరి మాజీ మంత్రి కేటీఆర్‌కు అత్యంత సన్నిహితులుగా ఉంటూ వచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి కేంద్రికరించి ఒక్కొక్క నేతను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. అందులో భాగంగా పర్శ హన్మాండ్లతో సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తుంది. పర్శ హన్మాండ్లు కాంగ్రెస్ పార్టీలోకి చేరితే మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. తన సన్నిహితులతో చర్చించి పర్శ హన్మాండ్లు దంపతులతో కలిసి అనుచర వర్గంతో త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# రెండు లక్షల రూపాయల రుణ మాఫీని వెంటనే అమలు చేయాలి

### బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి పత్రం

*చిగురుమామిడి, ప్రభాతవార్త*



చిగురుమామిడి మండల బీజేపీ శాఖ అధ్యక్షుడు పైడిపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం రోజున తీవ్రమైన సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలని కోరుతూ రాష్ట్ర బీజేపీ పార్టీ పిలుపు మేరకు తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ: 10వేల చొప్పున అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇంత వరకు పరిహారం అందలేదని, నష్టపోయిన రైతులకు కనీసం ఎకరాకు రూ: 25వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, వరి ధాన్య కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకు వచ్చే ధాన్యానికి క్వింటాలుకు రూ: 500 చొప్పున బోనస్ ప్రకటించాలన్నారు. తేమ, తరుగు, తాలు పేరుతో క్వింటాలుకు 4నుండి 6కిలోల చొప్పున రైతులు నష్టపోకుండా చూడాలన్నారు. ఎన్నికల్లో ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రైతులకు, కౌలు రైతులకు 15వేల చొప్పున, భూమి లేని వ్యవసాయ కూలీలకు 12వేలు ఇవ్వాలని, రైతులకు తక్షణమే 2లక్షల రుణమాఫీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చడంలో జాప్యం చేస్తే రైతుల వెంట భారతీయ జనతా పార్టీ ఉంటుందని శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు కంది శంకర్, పెంథోట రఘు, కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, రమేష్, సతీష్, రామన్న, శివప్రసాద్, వినయ్, రాజ్‌కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాలో 28 మంది అభ్యర్థులు ఎంపిక

### డిగ్రీ కశాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన జాబ్ మేళాలో వివిధ కంపెనీలలో 28 మంది అభ్యర్థులు ఎంపికయినట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. జాబ్ మేళాలో బిజెడ్ ఫిన్సర్వ్, అమెజాన్, విఎల్ఆర్ ఫెసిలిటేటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫార్మా కంపెనీ నుండి పలు కంపెనీలు ఇంటర్వ్యూలు చేయడానికి వచ్చినట్లు తెలిపారు. జాబ్ మేళాలో 65 మంది నిరుద్యోగ అభ్యర్థులు హాజరయినట్లు వివరించారు. విఎల్ఆర్ కంపెనీలో 8మంది అభ్యర్థులు, అమెజాన్ కంపెనీలో షార్ట్‌లిస్ట్‌లో 8మంది, బిజెడ్ ఫిన్సర్వ్ కంపెనీలో 12 మంది అభ్యర్థులు ఎంపికయినట్లు వెల్లడించారు. ఎంపికయిన అభ్యర్థులను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసులతో పాటు కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# నవోదయ,సైనిక్ పాఠశాలలో సీటు సాధించిన వివేకానందా విద్యార్థులు

*గంగాధర,ప్రభాతవార్త*

గంగాధర మండల కేంద్రానికి చెందిన వివేకానందా విద్యాలయం విద్యార్థులు ఇటివల వెలువడిన ,నవోదయ,సైనిక్ పాఠశాలలో సీట్లు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ పి.లక్ష్మారెడ్డి తెలిపారు.నవోదయ పాఠశాలలో ఎ.అద్వైత్ అర్హత సాధించగా సైనిక్ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశానికి జి.రిషేందర్,ఎం.అభిశేక్,ఎం.జశ్వంత్,జిసాహిత్ సీట్లు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులందరిని చొప్పదండి శాససభ్యులు మేడిపల్లి సత్యం ప్రత్యేకంగా అబినందించారు.ఒకే పాఠశాల నుండి అత్యధిక సీట్లు రావడంతో పాఠశాల యాజమాన్యాన్ని,ఉపాధ్యాయబృందాన్ని పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జి.అనంతరెడ్డి, ప్రవధానోపాధ్యాయులు నర్సింగారావు,.ఉషారాణి అద్యాపకబృందం పాల్గొన్నారు.



చొప్పదండి వార్త

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*




సింగిల్ విండో ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో సిబ్బంది సోమవారం ప్రారంభించారు. దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని కోరారు. ప్రభుత్వం సరైన గిట్టుబాటు ధర కల్పిస్తుందని వివరించారు. కార్యక్రమంలో సింగిల్ విండో కార్యదర్శి చందుపట్ల రాజిరెడ్డి, మేనేజర్ పురం సత్యంరావు, సింగిల్ విండో డైరెక్టర్ మురళి, బోయిని నర్సయ్యలతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు మాజీ ఉప సర్పంచ్ రాజీనామా

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

గంభీరావుపేట మండలం దమ్మన్నపేట మాజీ ఉప సర్పంచ్ ఆరుట్ల అంజిరెడ్డి సోమవారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాజీనామా లేఖను జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్యకు అందచేసినట్లు తెలిపారు. పార్టీ ఆవిర్భావం నుండి అకింత భావంతో పార్టీలో పనిచేసినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై ఉన్న విశ్వాసం నమ్మకంతో ఇన్ని రోజులు పార్టీ అభివృద్ధికి పనిచేసినట్లు వ్యక్తిగత కారణాలతో పార్టీలో కొనసాగలేనని భావించి పార్టీకి పార్టీ క్రీయాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు రాజీనామా లేఖలో పేర్కొన్నారు.

# లోక్‌సభ ఎన్నికల్లో 33 శాతం సీట్లు మహిళలకు కేటాయించాలి





**మెటుపల్లి అర్బన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:-**వచ్చే లోకసభ ఎన్నికల్లో మహిళలకు అన్ని రాజకీయ పార్టీలు 33 శాతం సీట్లు కేటాయించాలని మహిళా న్యాయవాది తెడ్డు సురక్ష అన్నారు. సోమవారం ఆమె ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత లోక్ సభలో 15 శాతం మహిళలు ఎంపీలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారని, రాజ్యసభలో 13 శాతం మంది మహిళలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్ర శాసనసభలో 8 శాతం మంది మహిళలు రితినిత్యం వహిస్తున్నారని తెలిపారు. ఇంతకంటే ఏమైనా దారుణం ఉందా అని సురక్ష మనోవేదనను వ్యక్తం చేశారు. మహిళా అభ్యున్నతి ఎలా జరుగుతుందని ఈ సందర్భంగా ప్రశ్నించారు. శాసనసభ ఎన్నికల్లో కానీ, లోకసభ ఎన్నికల్లో కానీ గడిచిన కాలంలో ఏ పార్టీలు కూడా మహిళలకు ఏమాత్రం న్యాయం చేయలేదన్నారు. మహిళలకు ఎలాంటి అవకాశాలు కల్పించకుండా దాటవేయండం శోచనీయమన్నారు. ఇప్పటికయిన వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మహిళలకు కనీసం 33 శాతం సీట్లుకేటాయించాలన్నారు చట్టాలు చేసే లోక్ సభలో మహిళలు ప్రాతినిత్యం అధికంగా ఉంటేనే మహిళా హక్కులు సాధించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ నాడు పురుషులకు సమానంగా ఉన్న మహిళలు 50 శాతంగా ఉండే రిజర్వేషన్ 2023లో బీసీ మహిళలకు న్యాయం చేకూరలేదని బీసీ మహిళలకు న్యాయం జరగాలంటే బీసీలకు రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి దేశ కుల, జన గనన జరగాలని మహిళా న్యాయవాది తెడ్డు సురక్ష ఈ సందర్భంగా పేర్కొన్నారు.

వేములవాడ వార్త

# ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది

-- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్, ప్రభాత వార్త:

ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం వేములవాడ రూరల్ మండలం పోశెట్టిపల్లి, నాగయ్యపల్లిలో ప్రభుత్వ విప్ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పది సంవత్సరాల నియంతృత్వ పాలనకు చరమగీతం పాడి ప్రభుత్వ పాలన ఏర్పాటులో తోడ్పాటు అందించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. 6 గ్యారంటీలలో 5 గ్యారంటీలు ప్రజలలో మంచి పేరు వస్తుందని, రైతు భరోసా పై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తుందని, ఇప్పటి వరకు రైతు భరోసా ఇచ్చామని అన్నారు. గత ప్రభుత్వం ఏప్రిల్ నాటికి రైతుబంధు ఇచ్చిందని, కానీ ప్రస్తుతం ప్రభుత్వం ముందుగానే రైతు భరోసా ఇస్తుందన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాల కాలం పాటు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ నియోజకవర్గ అభివృద్ధి పట్టించుకోలేదని, మల్రెపల్లి రిజర్వాయర్ ను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సాగునీటికి అత్యంత



ప్రాధాన్యత ఇస్తున్నామని, నియోజకవర్గం నుండి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణాన్ని అసెంబ్లీ పుస్తకంలో చేర్చారని గుర్తు చేశారు. త్వరలోనే మల్రెపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపడతామని అన్నారు. పార్టీలకతీతంగా రాజకీయాలతో సంబంధం లేకుండా వేములవాడ నియోజకవర్గంతో పాటు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తాన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై వినతి పత్రం అందజేత



బోయినిపల్లి, ప్రభాత వార్త:

బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఇచ్చిన పిలుపు మేరకు రైతు సమస్యలపై సోమవారం బోయినిపల్లి మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బిజెపి బోయినిపల్లి మండల శాఖ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో తహశీల్దార్ అందుబాటులో లేకపోవడంతో ఆర్ఐకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు పదివేల సాయం చేస్తానన్న ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రైతులకు సహాయం చేయకుండా మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు, కౌలు రైతులకు 15వేల రూపాయల చొప్పున రైతుబంధు అందిస్తామని మాట తప్పిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర 500 రూపాయల బోనస్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. వెంటనే ఐకెపి సెంటర్లను తెరిచి చివరి గింజ వరకు తరుగు లేకుండా కొనుగోలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలిపారు. అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ కింద రూ. 2లక్షలు చేస్తామని హామీ ఇచ్చారని కానీ ఇప్పటి వరకు చేయలేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పరశురాములు, బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అమిరిశెట్టి గంగయ్య, బిజెపి ఎస్సి మోర్చా మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు, బిజెపి సీనియర్ నాయకులు క్యాతం తిరుపతి రెడ్డి, బిజెపి మండల ఉపాధ్యక్షులు రెడ్డివేని రాజు, బిజెపి ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి రాజూరి కిరణ్, బిజెవైఎం మండల ఉపాధ్యక్షులు కళ్యాణం అనిల్, సవనపల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

-- రూరల్ బిజెపి నాయకులు ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేత

వేములవాడ రూరల్, ప్రభాత వార్త:

జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు రైతుల పక్షాన వేములవాడ రూరల్ మండల ఎమ్మార్వో రైతుల పక్షాన 100 రోజులలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి ఆధ్వర్యంలో నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు పదివేల సాయం చేస్తానన్న ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రైతులకు సహాయం చేయకుండా మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు, కౌలు రైతులకు 15వేల రూపాయల చొప్పున రైతుబంధు అందిస్తామని మాట తప్పిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర 500 రూపాయల బోనస్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. వెంటనే ఐకెపి సెంటర్లను తెరిచి చివరి గింజ వరకు తరుగు లేకుండా కొనుగోలు చేయాలని లేని పక్షంలో పెద్ద



ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలిపారు. అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ కింద రూ. 2లక్షలు చేస్తామని హామీ ఇచ్చారని కానీ ఇప్పటి వరకు చేయలేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు వివిధ మూర్తి, అధ్యక్షులు, మండల కార్య వర్గ, నాయకులు, బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు శాంతియుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

-- డిఎస్పి నాగేంద్ర చారి

వేములవాడ రూరల్, ప్రభాత వార్త:

ప్రజలు శాంతియుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని డిఎస్పి నాగేంద్ర చారి తెలిపారు. సోమవారం వేములవాడ రూరల్ మండల పరిధిలో గల అన్ని రాజకీయ పార్టీల నాయకులతో రానున్న పార్లమెంట్ ఎన్నికల గురించి అవగాహన కార్యక్రమంను వేములవాడ డిఎస్పి నాగేంద్ర చారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ... గతంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుటకు సహకరించిన విధంగానే రానున్న ఎన్నికలు కూడా సహకరించి ప్రతి ఓటర్ ఓటు వేయడంలో నాయకులు సహకరించాలని ఎన్నికల నేపథ్యంలో ఒకరిపై ఒకరు బేధాభిప్రాయాలకు పోకుండా సోషల్ మీడియా వేదికగా ఇతర పార్టీల గురించి కానీ నాయకుల గురించి కాని అసభ్యకర పోస్టులు పెట్టకూడదని, ప్రతి ఒక్కరు చట్టానికి లోబడి ఎన్నికల నియామవళి పాటించాలని, లేకపోతే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి

-- మల్యాలలో కేంద్ర బలగాలతో పోలీస్ కవాతు

మల్యాల, ప్రభాత వార్త:



త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల దృష్ట్యా ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు గాను శాంతిభద్రతల పరిరక్షణ కు గాను మల్యాల మండల కేంద్రంలో సోమవారం కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని, ఎటువంటి అలజడులు, అసాంఘిక శక్తులకు తావు లేకుండా తమ బలగాలు సహకరిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మల్యాల బ్లాక్ చౌరస్తా నుండి నిర్వహించిన పోలీస్ కవాతు కి విద్యార్థులు స్వాగతించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్సి భీమ్ రావు, ఏఎస్పి శివం, జగిత్యాల డిఎస్పి రఘుచందర్, మల్యాల సిఐ నీలం రవి, ఇన్స్పెక్టర్ వేణు, మల్యాల ఎస్ఐ అబ్దుల్ రహీం, సిఐఎస్ఎఫ్ అధికారులు పాల్గొన్నారు.


## నేడు తేలనున్న మల్యాల ఎంపిపి పై అవిశ్వాసం ఉత్కంఠ....!!!!

మల్యాల, ప్రభాత వార్త:

బిఆర్ఎస్ కు చెందిన మల్యాల మండల పరిషత్ అధ్యక్షురాలు మిట్టపల్లి విమలపై ఎంపిటిసిలు ప్రవేశపెట్టిన అవిశ్వాస నోటీస్ పై ఉత్కంఠకు మంగళవారం రోజు తెరపడనుంది. ఎంపిపి విమల పై 10 మంది ఎంపిటిసిలు గతంలో జారీ చేసిన నోటిసు పై హైకోర్టు స్టే ఇవ్వడంతో వాయిదా పడగా తిరిగి ఈనెల 2 న ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో అవిశ్వాసం పై బల పరీక్ష కు ఆదేశాలు జారీ అయ్యాయి. రెండోసారి అవిశ్వాసం పై బలపరీక్షలు ఎంపిపి విమలపై సభ్యులు జారీ చేసిన నోటీస్ పై బలపరీక్ష నిర్వహించడానికి అధికారులు సర్వం సిద్ధం చేయగా మరోవైపు ఇరు వర్గాలు బలపరీక్ష కోసం ఎవరికి వారే ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. కాగా ఎంపిపి ని ఎట్టి పరిస్థితిలో గద్దె దించుతామని బిజెపి, కాంగ్రెస్, టీఆర్ఎస్ ఒక వర్గం గట్టిగా పట్టు పడుతుండగా మరోవైపు అసమ్మతి ఎంపిటిసిలకు దీటుగా క్యాంపు పెట్టి తమ పంతం నెగ్గించుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా ఎంపిపి విమలపై పెట్టిన అవిశ్వాస తీర్మానం గత మూడు నెలలుగా ఉత్కంఠ కు దారి తీయగా నేడు జరగనున్న బల పరీక్షలో ఏ విధమైన అనూహ్యమైన పరిణామాలు ఉంటాయోనని ఆసక్తిగా చూస్తున్నారు.

## ఘనంగా ఇఫ్తార్ విందు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఎంబి గార్డెన్స్ లో ముస్లిం సోదరులకు ప్రతి ఏటా నిర్వహించే విధంగా ఇఫ్తార్ విందును పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు సోమవారం ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందులో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు అంజద్, మన్నత్, సర్వర్, సజ్జత్, కాంగ్రెస్ పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలున్నారు.

# అన్ని రాజకీయపార్టీలు వికలాంగుల కోసం ప్రత్యేక మ్యానిఫెస్టోను పెట్టాలి

## – దివ్యాంగుల హక్కుల సభలో ఇనుముల డిమాండ్

మంథని - ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా కోటిమందికి పైగా ఉన్న దివ్యాంగుల కోసం రాబోయే ఎన్నికల దృష్ట్యా అని ్న రాజకీయపార్టీలు ప్రత్యేక మానిఫెస్టోను ఏర్పాటు చేయాలని దివ్యాంగుల హక్కుల సంఘం ప్రతినిధి ఇనుముల సతీష్ డిమాండ్ చేశారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్టణంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో వికలాంగుల నెట్‌వర్క్ పూర్ణవిధం నిర్వాహణలో నేషనల్ సెంటర్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ ఫర్ డిజబుల్ పీపుల్ న్యూఢిల్లీ సౌజన్యంతో నిర్వహించిన దక్షిణ భారత ప్రాంతీయ సెమినార్‌లో పాల్గొని మాట్లాడారు. దేశంలో ఉన్న జనాభాలో దాదాపు కోటిమందికి పైగా దివ్యాంగులు ఉన్నారని వారిలో 21రకాల వైకల్యం కల్గిన దివ్యాంగుల హక్కుల కొరకు అన్ని రాజకీయ పార్టీలు ప్రత్యేక మానిఫెస్టోను ఏరా ్పటు చేయాలన్నారు. వికలాంగ హక్కులలో దేశం గణనీయమైన ప్రగతి సాదించినప్పటికి దివ్యాంగులను రాజకీయంగా చేర్చుకోవటం సవాల్‌గా మారిందన్నారు.రాబోయే ఎన్నికల్లో దివ్యాంగులు గణనీయమైన శక్తిని చూపిస్తారని అన్నారు. కోటికిపైగా ఉన్నవికలాంగుల అభివృద్ది కోసం దాదాపు 15వేలమంది సలహాలతో సమగ్రమైన మానిఫెస్టోను తయారు చేశామని ఇది అమలు చేసేవిధంగా ప్రతి రాజకీయ పార్టీ వికలాంగుల కోసం తమ మానిఫెస్టోలో ఈ పది అంశాలను చేర్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో 21 రకాల దివ్యాంగులకు పోలింగ్ బూత్‌ల్లో వారి వారి వైకల్యాలను బట్టి అనుకూల సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ఈ సెమినార్‌లో న్యూఢిల్లీ కి చెందిన ఎన్‌సిపిఇడిపి ప్రతినిధి అక్షయ్, జాతీయ వికలాంగుల నెట్‌వర్క్ తెలుగు రాష్ట్రాల ఇంచార్జీ నల్లగొండ శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జీ జీలకర్ర రమణ, పూర్ణవిధం సంస్థ వ్యవస్థపకురాలు కావ్య పూర్ణిమ, వైజాగ్ వాలెంటీర్ అసోషియేషన్ అధ్యక్షుడు కె.సతీష్‌తో పాటు పలువురు వికలాంగులు పాల్గొన్నారు







# బిక్షేశ్వర స్వామి దేవాలయంలో వైభవంగా ఎక్కాహం

మంథని - ప్రభాతవార్త





మంథని పట్టణంలోని శ్రీబిక్షేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం బిక్షేశ్వరస్వామి దేవా లయం కమిటీతో పాటు కొత్త శ్రీనివాస్‌గుప్త ఆధ్వర్యంలో వైభవంగా ఎక్కాహం భజన కార్యక్రమాన్ని నిర్వ హించారు. సోమవారం ఉదయం 8.10 గంటలకు ప్రారంభించిన ఎక్కాహం మంగళవారం ఉదయం 8గంటల వరకు ఎక్కాహం భజన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. పాళీల వారిగా భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ బిక్షేశ్వరసా ్వమిని వివిధ రకాల పూలతో ధాన్యాలతో అందంగా అలంకరించారు. అదేవిధంగా మంగళవారం అన్నదాన కార్యక్రమం ఉంటుందని దీనిని భక్తులు విజయవంతం చేయాలని కోరారు.

# రైతుల సమస్యలపై వినతి పత్రం అందజేత



శంకరపట్నం, ప్రభాత వార్త:

రైతులు పడుతున్న గోస ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని బిజెపి శంకరపట్నం మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు పదివేల సాయం చేస్తానన్న ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రైతులకు సహాయం చేయకుండా మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు, కౌలు రైతులకు 15వేల రూపాయల చొప్పున రైతుబంధు అందిస్తామని మాట తప్పిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర 500 రూపాయల బోనస్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. వెంటనే ఐకెపి సెంటర్లను తెరిచి చివరి గింజ వరకు తరుగు లేకుండా కొనుగోలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలిపారు. అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ కింద రూ. 2లక్షలు చేస్తామని హామీ ఇచ్చారని కానీ ఇప్పటి వరకు చేయలేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు జంగా జైపాల్, శంకరపట్నం మండల బిజెపి ప్రధాన కార్యదర్శులు దాసరపు నరేందర్, కొయ్యడ అశోక్, మండల దళిత మోర్చా అధ్యక్షులు కనకం సాగర్, ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నిమ్మశెట్టి సంపత్, సీనియర్ నాయకులు దొంగల రాములు, ఎల్కపల్లి సంపత్, పల్లె శివా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నెగ్గిన అవిశ్వాసం

పాలకుర్తి, ప్రభాత వార్త:

పాలకుర్తి ఎంపిపి వ్యాల్ల అనసూర్య రామిరెడ్డి పై సోమవారం ప్రవేశపెట్టిన అవిశ్వాసం నెగ్గింది. పెద్దపల్లి ఆర్‌డివో గంగయ్య నిర్వహించిన సమావేశంలో అవిశ్వాసానికి అనుకూలంగా హాజరైన ఆరుగురు ఎంపిటిసిలు చేతులెత్తారు. మొత్తం తొమ్మిది మంది ఎంపిటిసిలకు గాను ఆరుగురు ఎంపిటిసిలు సమావేశానికి హాజరయ్యారు. బసంత్ నగర్ నుండి పాత భాగ్యలక్ష్మి, పొట్యూరు నుండి గంగాధర రమేష్, కొత్తపల్లి నుండి సంతపురి ప్రియాంక, ఈసాల తక్కలపల్లి నుండి ఎర్రం స్వామి, పాలకుర్తి నుండి దుర్గం కుమార్, ఎలకల పల్లి నుండి సతీష్ సమావేశానికి హాజరయ్యారు. అవిశ్వాసానికి అనుకూలంగా టు బై థర్డ్ మెజార్టీ ఉండడంతో అవిశ్వాసం నెగ్గినట్లు ఆర్‌డివో గంగయ్య ప్రకటించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బసంత్ నగర్ ఎస్‌ఐ ఆర్. స్వామి బందోబస్తు చర్యలు చేపట్టారు. దీంతో ఎంపిపి పదవి కాంగ్రెస్ వశమైంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన పొట్యూరు ఎంపిటిసి గంగాధర రమేష్ అవిశ్వానికి కేంద్రబిందువయ్యారు. సాంకేతికంగా మరికొన్ని నిర్ణయాలు తీసుకున్నంతరం అధికారులు ఎంపిపి ఎన్నికను ప్రకటించనున్నారు. మరోవైపు అవిశ్వాసం నెగ్గిన అనంతరం గంగాధర రమేష్ ను ఆయన అభిమానులు సత్కరించారు.



# ఘనంగా నేత్రదాత లక్ష్మి సంస్మరణ సభ

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల గ్రామానికి చెందిన నేత్రదాత ముంజాల లక్ష్మి సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ ఓదెల మండల జాయింట్ సెక్రటరీ అల్లం సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కుమారులు మహేందర్, రాజులకు జ్ఞాపికను అందజేసి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చిన కుటుంబ సభ్యులకు నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంతోష్ పాల్గొన్నారు. అలాగే సమాజహితం కోరి నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి. శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, రమేష్, రామకృష్ణ రెడ్డి, రాజమౌళి, పృథ్వీరాజ్, వాసు, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు తానిపర్తి విజయ లక్ష్మి, బంక కళావతి, కోశాధికారి మనీషా అగర్వాల్, ప్రతినిధి బేణిగోపాల్ త్రివేది అభినందనలు తెలిపారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

కాల్వశ్రీరాంపూర్, ప్రభాత వార్త:

కాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన బుర్ర ముత్యాలు గౌడ్ తండ్రి చెందారు. బాధిత కుటుంబాలను సోమవారం వారి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నూనేటి సంపత్ యాదవ్, నిదానపురం దేవయ్య, సుముఖం మల్లారెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త.



మండలంలోని తిమ్మాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సహకార సంఘం కార్యదర్శి వందుగ సంపత్ మాట్లాడుతూ సహకార సంఘం పరిధిలోని తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా, గోధూర్ రైతులు యాసంగి 2023-2024 వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు లోక నరేందర్‌రెడ్డి, రాజేశుని రాజు, రాజేశుని వినోద్, చిట్యాల దిలీప్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎఫ్‌సిఎల్ నుంచి 11.19లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి

– ఆర్ఎఫ్‌సిఎల్ సిజిఎం సుధీర్ కుమార్ ఝా

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరంలో 11,19,753.54 మెట్రిక్ టన్నుల వేప పూతతో కూడిన యూరియాను ఉత్పత్తి చేసినట్లు ఆర్ఎఫ్‌సిఎల్ సిజిఎం సుధీర్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో నుంచి తెలంగాణకు 4,45,861.89 మెట్రిక్ టన్నులు, ఆంధ్రప్రదేశ్‌కు 1,53,383.94 మెట్రిక్ టన్నులు, కర్ణాటకకు 1,83,070.44 మెట్రిక్ టన్నులు, మహారాష్ట్రకు 78,745.23 మెట్రిక్ టన్నులు, ఛత్తీస్‌ఘడ్‌కు 85,862.07 మెట్రిక్ టన్నులు, తమిళనాడుకు 99,006.03 మెట్రిక్ టన్నులు, మధ్యప్రదేశ్‌కు 74,093.94 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు వివరించారు. ఆర్ఎఫ్‌సిఎల్ శక్తి వినియోగం 5.0జి కాల్ పర్ మెట్రిక్ టన్నుగా రూపొందించబడిందని, 2022-23 ఆర్థిక సంవత్సరంలో 4.9333 జి కాల్ పర్ మెట్రిక్ టన్ను యూరియా యొక్క ఉత్తమ శక్తి వినియోగ గణాంకాలను కూడా సాధించిందని తెలిపారు. ఆర్ఎఫ్‌సిఎల్ పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యంతో 11.19 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించడంలో కీలక పాత్ర పోషించిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సిజిఎం సుధీర్ కుమార్ ఝా అభినందించారు.

## సిఇఐఆర్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

– గోదావరిఖని టూటౌన్ సిఐ బి.రవీందర్

– పోగొట్టుకున్న ముబైల్ ఫోన్ తిరిగి బాధితునికి అప్పగింత

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.** పోగొట్టుకున్న ముబైల్ ఫోన్‌ను సిఇఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి పొందే అవకాశం ఉందని, ఈ సదుపాయాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని గోదావరిఖని టూటౌన్ సిఐ బి.రవీందర్ అన్నారు. యైటింక్లయిన్‌కాలనీకి చెందిన బండి విజయ్ చందర్ అనే వ్యక్తి తన ముబైల్ ఫోన్‌ను పోతనకాలనీ నుంచి యైటింక్లయిన్ కాలనీకి వెళ్లే దారిలో ఎక్కడో పోగొట్టుకున్నాడు. దీంతో గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, సిఇఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి, ఫోన్‌ను గుర్తించి బాధితునికి సిఐ బి.రవీందర్ సోమవారం అప్పగించారు. ఫోన్ విలువ 21వేల రూపాయలు ఉంటుందని బాధితుడు తెలిపాడు. పోగొట్టుకున్న ఫోన్‌ను గుర్తించి తిరిగి అప్పగించిన పోలీసులకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపాడు.




## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

– బిజెపి నాయకుల డిమాండ్

**చందుర్తి, ప్రభాతవార్త.** పంటలు ఎండిపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిజెపి మండల అధ్యక్షులు రాకేష్ అన్నారు. సోమవారం చందుర్తి తహశీల్దార్ కార్యాలయంలో బిజెపి నాయకులు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీలతకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలు ఎండిపోయిన రైతులకు తక్షణమే ఎకరానికి 25వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి క్వింటాల్ ధాన్యానికి 500 చొప్పున బోనస్ ప్రకటించాలని, కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి, ధాన్యం కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చింతకుంట గంగాధర్, పేరుక గంగరాజు, గడికొప్పుల జీవన్, ఆది రవి, మెంగని రాజేందర్, శ్రీనివాస్, అయోధ్య పరశు రాములు, బోరిగాయ తిరుపతి, మర్రి రాజు, సంపునూరి దేవయ్య తదితరులున్నారు.




# పార్లమెంట్ ఎన్నికలు పూర్తి కాగానే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతోపాటు ఇళ్లు మంజూరు చేస్తాం

– రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హామీ

– టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంత్రికి వినతి పత్రం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

సమాజానికి నాల్గవ పిల్లర్‌గా ఉన్న జర్నలిస్టులకు ఎన్నికలు పూర్తి కాగానే ఇళ్ల స్థలాలతోపాటు ఇళ్లు మంజూరు చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తామని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. సోమవారం పెద్దపల్లిలో టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా శాఖ అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, జర్నలిస్టులు ఆయనతోపాటు పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణా రావు, రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌లకు వినతి పత్రాలు అందజేశారు. జిల్లాలో ఉన్నటువంటి అర్హులైన జర్నలిస్టులందరికీ తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తున్న విధంగా 250 గజాల స్థలంతోపాటు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని మంత్రికిచ్చిన వినతి పత్రంలో కోరారు. అలాగే ఆరోగ్యశ్రీతో సంబంధం లేకుండా జర్నలిస్టుల కుటుంబాలకు 10లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యాన్ని కల్పించాలని పేర్కొన్నారు. అలాగే జర్నలిస్టులకు రైతు బీమా వలే 10లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రస్తుతం అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో జిల్లా పాసులు గల జర్నలిస్టులకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉచిత ప్రయాణం కల్పిస్తుండగా, స్టేట్ పాసులు గల జర్నలిస్టులకు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు 1/3వ వంతు ఛార్జీలు తీసుకుంటున్నారని, మహిళలకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని పేర్కొన్నారు. అదేవిధంగా జర్నలిస్టులందరికీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సర్వీసుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. అలాగే జిల్లాలోని ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 50 నుంచి 75శాతం వరకు ఫీజుల్లో రాయితీ కల్పించాలని కోరారు. జిల్లా కేంద్రంతోపాటు మంథని, సుల్తానాబాద్ పట్టణాల్లో ప్రెస్ భవనాల నిర్మాణాల కోసం స్థలాలు కేటాయించడంతోపాటు నిధులు మంజూరు చేయాలని కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ సమాజంలో



జర్నలిస్టులు నాలుగో స్తంభం లాంటి వారని, వృత్తి పరంగా వారు ఎన్నో ఎదుర్కొంటున్నారని అన్నారు. వారు కోరిన విధంగా జర్నలిస్టులందరికీ ఇంటి స్థలంతోపాటు ఇండ్లు మంజూరు చేసేందుకు ఎన్నికల తర్వాత కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. అంతేగాకుండా ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, జిల్లా జాయింట్ సెక్రటరీ బాలసాని రాజయ్య, దాడుల నివారణ కమిటీ, పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు చింతకింది చంద్రమొగిలి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరెల్లి మల్లేశం, లింగమూర్తి, ఎండి.గౌస్ పాషా, పెద్దపల్లి మండల శాఖ అధ్యక్షులు వీరమల్ల విద్యా సాగర్, ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్, జర్నలిస్టులు సామల హరికృష్ణ, బెజ్జంకి నరేష్, లక్ష్మణ్, బీరు రంజిత్ కుమార్, పి.కుమార్, జంజిరాల లక్ష్మణ్, నాగపురి తిరుపతి, చేగొండ రవి కుమార్ తదితరులున్నారు.

# జోగాపూర్‌లో నకిలీ ధ్రువీకరణ పత్రం కలకలం

– పంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ

– పోలీస్ స్టేషన్‌లో పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి పేరిట నకిలీ ధ్రువీకరణ పత్రం బయట పడింది. గ్రామస్తుల కథనం ప్రకారం జోగాపూర్ గ్రామానికి చెందిన బుర్ర వెంకటేశం తన తల్లి రామవ్వ పేరిట ఉన్న ఇల్లు 1998-99 నుంచి 2024-25 వరకు రివిజన్ రిజిస్టర్ ప్రకారం ప్రస్తుతం 2024 ఫిబ్రవరిలో బుర్ర వెంకటేశం పేరిట దస్తవేజు ప్రకారం మారినట్లు పంచాయతీ కార్యదర్శి పేరిట ధ్రువీకరణ పత్రాన్ని పొందారు. ఇట్టి ధ్రువీకరణ పత్రంలో ప్రైవేట్ బ్యాంక్‌లో రుణాన్ని పొందేందుకు దరఖాస్తు చేసుకోగా, సంబంధిత బ్యాంక్ అధికారులు జోగాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయానికి సంబంధిత పత్రాలతో విచారణకు రాగా, పంచాయతీ కార్యదర్శి కవిత ఈ ధ్రువీకరణ పత్రం తాను ఇచ్చింది కాదని నిర్ధారించుకుంది. పంచాయతీ కార్యదర్శి ఈ విషయాన్ని గ్రామ ప్రముఖులకు తెలియజేయగా, ప్రజాప్రతినిధులు జోక్యంతో విషయాన్ని రహస్యంగా ఉంచారు. అయినప్పటికీ కార్యదర్శి కవిత చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

### సంతకం ఫోర్జరీ చేసిన వ్యక్తిపై కేసు నమోదు...

జోగాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎర్రం కవిత సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ ముద్రలు తయారు చేసిన ఇదే గ్రామానికి చెందిన బుర్ర వెంకటేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ సోమవారం తెలిపారు. ఇంటి రుణం కోసం ప్రైవేట్ బ్యాంక్‌లో వెంకటేష్ దరఖాస్తు చేసుకోగా, అందులో గ్రామ పంచాయతీ కార్యదర్శి పత్రాన్ని సమర్పించగా, అట్టి పత్రం విచారణ కోసం గ్రామ పంచాయతీకి రాగా, కార్యదర్శి నకిలీ ధ్రువపత్రమని కార్యదర్శి నిర్ధారించుకొని చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, వెంకటేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.




## సింగరేణి సిఅండ్ఎండిని సన్మానించిన అధికారుల సంఘం

గోదావరిఖని, ప్రభాతవార్త.

2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించిన సందర్భంగా సింగరేణి సిఅండ్ఎండిని హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో అధికారుల సంఘం నయకులు సోమవారం కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి సిఅండ్ఎండికి అధికారుల సంఘం నాయకులు పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా డైరెక్టర్లు డి.సత్యనారాయణ, ఎన్‌వికె శ్రీనివాస్, జి.వెంకటేశ్వర్‌లను, ఇడి కోల్ మూవ్‌మెంట్ అల్విన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు టి.లక్ష్మీపతి గౌడ్, జనరల్ సెక్రటరీ పి.నర్సింహులు, వైస్ ప్రెసిడెంట్ పొనగోటి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ కిరణ్ రాజ్‌కుమార్, అధికారులు పి.మోహన్ రావు, డాక్టర్ విష్ణు, మదార్ ఉన్నారు.



# ప్రతి ఇంటికి తాగునీరు అందించేలా యుద్ధ ప్రాతిపదికన పని చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- తాగునీటి సరఫరా, పాఠశాలలో మౌళిక వసతుల కల్పనపై సమీక్షించిన జిల్లా కలెక్టర్





**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఉన్న ప్రతి ఇంటికి తాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, రాబోయే రెండు నెలల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తాగునీటి ఇబ్బందులు రాకుండా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తన క్యాంప్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి తాగునీటి సరఫరా, పాఠశాలలో మౌళిక వసతుల కల్పనపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించిన నివేదిక ప్రకారం ఎలిగేడులోని నేతకానిపల్లె, ఓదెలలో సుందిళ్లపల్లి, కోతులపల్లి, పెద్దపల్లిలోని ఎస్ఆర్ఎస్పి కాలనీ, నాయక్‌పల్లి గ్రామాలు మిషన్ భగీరథ కింద కవర్ కాలేదని, సదరు గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వేసవి కాలంలో ప్రత్యామ్నాయ తాగునీటి సరఫరా ఏర్పాట్లు పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రాబోయే రెండు నెలల పాటు తాగునీటి సరఫరాపై యుద్ధ ప్రాతిపదికన అధికారులు పని చేయాలని, ప్రతి రోజూ క్షేత్రస్థాయిలో పరిస్థితిని పర్యవేక్షిస్తూ ప్రజలు తాగునీటికి ఇబ్బందులకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని, తాగునీటి సరఫరా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, ఈఈలు గ్రిడ్ కె.పూర్ణ చందర్, ఇంట్రా జి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రైతులు పండించిన ధాన్యం పూర్తి స్థాయిలో కొనుగోలు చేసేందుకు పకడ్బందీ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ జివి.శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ యాసంగి పంట ధాన్యం కొనుగోలు చేసేందుకు వీలుగా జిల్లాలో ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని, జిల్లాలో వరి కోతల ఆధారంగా మరో 7 రోజులలో పూర్తిగా 305 ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యాప్తంగా ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రం ప్రారంభం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మెనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# ధాన్యం కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డ్‌లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శ్యాం ప్రసాద్ లాల్ ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యం పూర్తి స్థాయిలో కొనుగోలు చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, యాసంగి సీజన్‌కు సంబంధించి 3లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన ప్యాడీ క్లీనర్లు, తేమ శాతం మీటర్లు, టార్పాలిన్లు, డిజిటల్ వెయింగ్ యంత్రాలు, మొదలైన సామగ్రి సిద్ధం చేశామని, వేసవి దృష్ట్యా ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద తాగునీరు, నీడ కోసం ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. రైతుల వద్ద నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసిన 48గంటల్లోగా చెల్లింపులు జరిగే విధంగా ఏర్పాటు చేశామని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లయి కార్పొరేషన్ జిల్లా మెనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# అపరిచులతో అప్రమత్తంగా ఉండాలి

- మహిళ హత్య కేసులో నిందుతుడు అరెస్ట్

- వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ - సెల్ ఫోన్ స్వాధీనం

- పరారిలో మరోక నిందుతుడు - హత్య మిస్టరి చెదించిన పోలీసులు



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ఇతర ప్రాంతల నుండి వచ్చిన అపరిచుతలతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి అఖిల్ హాజన్ సూచించారు.ఇటీవల పట్టణంలో జరిగిన మహిళ హత్య కేసు వివరాలను పట్టణ పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ వివరాలను వెల్లడించారు.అశోక్ నగర్‌లో అనుమానస్పదంగా మహిళ మృతి పై కేసు నమోదు చేసి దరాప్యు నిర్వహించగా బీహర్ చెందిన ఇద్దరు వ్యక్తుల వలస కూలీల ప్రమోయం ఉందని తెలిపారు.బతుకు దేరువు కోసం సిరిసిల్లకు వచ్చిన రూడల్ సదా, రాంబ్బిక్స్ సదా గత అరు నెలలుగా కూలీ పనులు చేస్తు జీవనం సాగించారు. కోడిముంజ గ్రామని చెందిన రమ అనే మహిళ కూలి పనికి వచ్చేది. రమ సనిహిత్నం పెంచుకోవడంతో రూంకు వెల్లి పార్టీ చేసుకోన్నారని తెలిపారు.మద్యం మత్తులో మహిళన ఇద్దరు వ్యక్తులు అనుభవించారు.మద్యం మత్తు పోయిన తరువాత ఎవరికైన విషయం చెప్పుతాదనే అనుమానంతో రాంబ్బిక్స్ సదా సిలిండర్‌తో తలపై కోట్టగా స్పృహ తప్పింది అన్నారు.రమ చనిపోయిందో లేదో అనే అనుమానంతో రూడల్ సదా లుంగీ తీసుకొని అమె ముఖం మీద పెట్టి గట్టిగా ఒత్తగా రమ ఊపిరాడక చనిపోయిందని అన్నారు.ఇద్దరు కలిసి సామాను సర్దుకొని ఎవరికి అనుమానం రాకుండా బిహార్ పారిపొవడం జరిగిందని అన్నారు.డిఎస్పి అద్వర్యంలో టౌన్ సిఐ రఘుపతి టాస్క్‌ఫోర్స్ సిఐ ప్రవిణ్ కుమార్,ఎల్లారెడ్డి పేట ఎస్ఐ రమాకాంత్ సిబ్బందితో స్పెషల్‌గా టీం దర్యాప్తులో భాగంగా నిందుతలతో ఏ2 నిందుతుడిని బీహార్ రాష్ట్రంలో అదుపులోకి తీసుకోవడం జరిగిందని అన్నారు. రమను చంపటానికి తలపై కొట్టి సిలిండర్ రక్తపు మరకల ప్యాంట్,మృతిరాలి సెల్ ఫోన్ సీజ్ చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందని అన్నారు.గ్రామాల్లో పట్టణాలలో అనుమానస్పద వ్యక్తులు కనపడితే పోలీస్ వారిక సమాచారం అందించాలని అన్నారు. గుర్తు వ్యక్తులు రూంలకు అద్దెకు ఇచ్చే సమయంలో పూర్తి సమాచారం తెలుసుకొని వారి వివరాలను,గుర్తింపు కార్డులను,వారి యొక్క వారి కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్‌లు తీసుకొని సబందిత పోలీసులకు అందించాలని అన్నారు.హత్య కేసు నిందుతులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహారించిన అధికారులను జిల్లా ఎస్పి అభినందించి రివార్డులు అందేశారు. ఈ సమావేశంలో డిఎస్పి చంద్రశేఖర్, సిఐ రఘుపతి, టాస్‌ఫోర్స్ సిఐ ప్రవిణ్ కుమార్, ఎస్ఐ రమాకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్‌లో

# నిషేధాజ్ఞల కొనసాగింపు

- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం కమిషనరేట్‌లో పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం, అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్‌పై నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో, అదేవిధంగా చిన్న పిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ధ కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలను 01.04.2024 నుంచి 01.05.2024 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం బట్టి ఈ కాల పరిమితి పొడగించబడే అవకాశం కూడా ఉందని పేర్కొన్నారు. ఐపిసి 188 హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

# ఎన్నికల విధుల్లో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

ఎలాంటి తప్పిదాలు జరుగకుండా చూసుకోవాలి

మాక్‌పోలింగ్ పకడ్భందిగా నిర్వహించాలి

అర్హులందరు పోస్టల్ బ్యాలెట్స్ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలి


కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**గంగాధర,ప్రభాతవార్త** పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొనే పివోలు,ఎపివోలు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గంగాధర మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చొప్పదండి నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఎన్నికల సిబ్బంది పోలింగ్ రోజున ఎలాంటి తప్పిదాలు జరుగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు.పోలింగ్ ముందురోజు, పోలింగ్ ముగిసిన తర్వాతా ఇవిఎంల సామగ్రిని జాగ్రత్తగా తీసుకెళ్ళాని పేర్కొన్నారు. పోలింగ్ రోజున తెల్లవారుజామున మొదట మాక్ పోలింగ్ నిర్వహిస్తే ఎదురైయ్యే ఇబ్బందులు తెలుస్తాయని అన్నారు.అసెంబ్లీ ఎన్నికలు విజయవంతంగా ముగిసేలా పనిచేసిన విధంగానే పార్లమెంట్ ఎన్నికల్లో పనిచేయాలని సూచించారు.ఇబ్బందులు సందేహాలు వస్తే పైఅధికారులను సంప్రదించాలని ,సొంత నిర్ణయాలు తీసుకోవద్దని అన్నారు.ఎన్నికల్లో పాల్గొనే సిబ్బంది ప్రతి ఒక్కరు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.అందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు.ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పూర్తి అయ్యేలా సిబ్బంది సహకరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, చొప్పదండి, గంగాధర, కొడిమ్యాల తహసీల్దార్‌లు నరేందర్,రమేశ్, రాజమణి,మాస్టర్ ట్రైనర్‌లు, పివోలు, ఎపివోలు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# బీరప్ప జాతర ఉత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**చందుర్తి, ప్రభాతవార్త** చందుర్తి మండల కేంద్రంలో సోమవారం జరిగిన బీరప్ప స్వామి జాతర ఉత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. స్వామివారి కల్యాణాన్ని, పట్నం కార్యక్రమాన్ని పూజారులు సంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ స్వామివారి కృప కటాక్షలు, ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు. జడ్పిటిసి నాగం కుమార్, జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకుల పులి సత్యం గౌడ్, గొట్టే ప్రభాకర్, బత్తుల కమలాకర్, పొన్నాల శ్రీనివాస రావు, బొజ్జ మల్లేశం పాల్గొన్నారు.



# నీటి కరువు గత ప్రభుత్వానిదే బాధ్యత

ఎల్లంపల్లి ప్రాజెక్టులో పిల్లర్లు కుంగడంతో నీరంతా సముద్రంలోకి

చివరి బొట్టు వరకు నీరందించి పంటలను కాపాడుతాం

రైతులకు అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే

పంట నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి పదివేల పరిహారం అందిస్తాం

సాగునీటి ఎద్దడికి గత ప్రభుత్వ వైఫల్యమే కారణం

కెసిఆర్ అనాలోచిత చర్యలతో రాష్ట్రం అప్పుల ఊబిలోకి నెట్టారు

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

ఘనంగా లక్ష్మణ్‌కుమార్ జన్మదిన వేడుకలు

శాలువతో సన్మానించి,లక్ష్మణ్‌కుమార్‌కు వెల్లువెత్తిన శుభాకాంక్షలు వెల్లువ



*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతోనే ఎల్లంపల్లి ప్రాజెక్టు పిల్లర్లు కుంగడంతో నీరంతా సముద్రంలోకి వృదాగా పోవడంతోనే నీటి కరువు ఏర్పడిందని దీనికి గత ప్రభుత్వం మాజీ సిఎం కెసిఆర్ బాద్యత వహించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో సోమవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్‌కట్‌చేసి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కు జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఎమ్మెల్యే లక్ష్మణ్‌కు జీవన్‌రెడ్డి శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఎల్లంపల్లి నుండి నీటిని తరలించే అవకాశం ఉన్నప్పుడు ఎస్ఆర్ఎస్‌పి నుండి నీటిని తరలించడంతో 10 టిఎంసిల మిడ్ మానేరుకు కొరత ఏర్పడిందని అన్నారు.గత ప్రభుత్వ అనాలోచిత చర్యలతో సాగునీటి సమస్య ఏర్పడింది.ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అన్నారు.పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10 వేలు అందిస్తామని అన్నారు.పదేళ్ల కాలంలో ఏనాడైనా రైతులను ఆదుకోవాలని ఆలోచన కలిగిందా అని కెసిఆర్‌ను నిలదీశారు.పంటల భీమా పథకం అమలు చేయకపోవడంతో పరిహారం అందలేదు.సిఎం రేవంత్‌రెడ్డి భవిష్యత్‌లో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి పంటల భీమా పథకం అమలు చేస్తామన్నారు.కెసిఆర్ గడిచిన ఐదేళ్ల కాలంలో పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని అన్నారు.పంట రుణాలు ప్రభుత్వమే పుచికత్తుగా ఉండి,ఖరీఫ్ నుండి యధావిధిగా పంట రుణాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.ప్రాజెక్టులోని నీటిని చివరి బొట్టు వరకు నీటిని అందించి,పంటలను కాపాడేందుకు కృషిచేస్తామన్నారు.కాళేశ్వరం రీ డిజైనింగ్ పేరిట కమిషన్ల కక్కుర్తితో 1,20,000 కోట్లకు పెంచారన్నారు.స్థానికంగా బ్లీచింగ్ పౌడర్ కలిపితే మిషన్ భగీరథతో ప్రయోజనం ఏమిటని అన్నారు.కెసిఆర్ వైఫల్యాలను కప్పి పుచ్చుకొని,రైతులపై కపటం చూపుతున్నారన్నారు.రైతులకు అండగా కాంగ్రెస్ మాత్రమే ఉంటుందని అన్నారు.రైతులకు రుణమాఫీ చేస్తే సోమరిపోతు అవుతాడని,చెప్పిన బిజెపి నాయకులు వ్యాపారస్తులకు రుణాలు మాఫీచేస్తే సోమరిపోతులు కారా అని నిలదీశారు.వ్యవసాయ ఉత్పత్తులను చట్టబద్దత కల్పించడం లేదన్నారు.సిఎం రేవంత్‌రెడ్డి సాగునీటికి ఇబ్బందులు పడకూడదని,నియోజకవర్గంలో కోటి రూపాయలు సాగునీటిపై ఖర్చు చేయాలని సూచించారు.పార్లమెంట్ ఎన్నికల అనంతరం బిఆర్ఎస్‌పార్టీ కనుమరుగు కాబోతుందని అన్నారు.ఉచిత బస్సు ప్రయాణం కల్పించినాం,200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామన్నారు.ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ పంటలు ఎండిపోతున్నాయి అని జగిత్యాల జిల్లాకు గానీ సాగునీటికి,తాగునీటికి ఒక్క ప్రాజెక్టు తీసుకువచ్చారా,ధర్మపురి నియోజకవర్గ సమస్యల కోసం కొప్పుల ఈశ్వర్ ఏనాడైన కెసిఆర్ దగ్గరికి వెళ్లాడా అని ప్రశ్నించారు.రిజర్వాయర్ ఏర్పాటు చేస్తాం అని చెప్పిన హామీ ఏమైందన్నారు. నియోజకవర్గంలో సాగు,తాగునీటి సమస్యలు పరిష్కారం కోసం సిఎం రేవంత్‌రెడ్డినిమూడు నెలల్లో ముప్పై సార్లు కలిసానని అన్నారు.కెసిఆర్‌కు రాజకీయంగా ఉపాదినిచ్చిన కరీంనగర్‌కు ఏమైనా చేశారా అని ప్రశ్నించారు.రైతులను రైస్‌మిల్లుర్లు దోపిడి చేస్తున్నా పట్టించుకోని ఈశ్వర్ రైతుల గురించి మాట్లాడడం హాస్యాస్పదం అన్నారు.కపట ప్రేమ,కొప్పుల ఈశ్వర్ ధోరణిని ఖండిస్తున్నామన్నారు.శాశ్వత నీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి,కాంగ్రెస్‌పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి,కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం,కొత్త మోహన్,గాజంగి నందయ్య,బండ శంకర్,గుంటి జగదీశ్వర్,గాజుల రాజేంధర్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంకు జగిత్యాల నారాయణ స్కూల్ విద్యార్థి

*జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :*



సిఎన్ఎపిఎస్ సంస్థ నిర్వహించిన జాతీయ ఒలంపియాడ్ ఎగ్జామ్స్‌లో నారాయణ ఉన్నత పాఠశాల విద్యార్థి ఏడవ తరగతి చదువుతున్న శివరామకృష్ణ జాతీయ రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించారు.శివరామకృష్ణ జాతీయస్థాయిలో 11వ ర్యాంకు రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంకు సాధించినందుకు గాను రవీంద్రభారతీలో జరిగిన అవార్డు ప్రధాన ఉత్సవంలో,కార్యక్రమ విశిష్ట అతిథి,నారాయణ గ్రూప్ జిఎం గోపాల్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు ప్రధాన ఉత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల ఎజిఎం చైతన్య రావు,ఆర్ఐ సత్యంరావు,ప్రిన్సిపల్ గట్ల ప్రకాష్ పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*కొడిమ్యాల,ప్రభాతవార్త :*

కొడిమ్యాల మండలంలోని 9 గ్రామాలలో కొడిమ్యాల, చెప్యాల, అప్పారావుపేట ,తిప్పాయపల్లి, చింతలపల్లి, రామ్‌సాగర్ ,హిమ్మత్ రావుపేట, సూరంపేట,గంగారాం తండా,గ్రామాల్లో సెర్ప్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు.వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సెర్ప్ సిసిలు సోమవారం ప్రారంభించారు.సిసిలు వీరకుమార్,మంగ,స్వరూప వారితో పాటు సిఎలు,మహిళా సంఘం వివోలు గ్రామ కార్యదర్శులు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాష

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల ఐడివోసిలో టిఎన్జీవో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంను సోమవారం రోజున ఏర్పాటు చేసిన చలివేంద్రంను సోమవారం రోజున ప్రారంభించిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష పాల్గొన్న పరిపాలన అధికారి హన్మంతరావు టిఎన్జీవో యూనియన్ నాయకులు,కలెక్టరేట్ సిబ్బంది.

## హనుమంతరావు సంతాప సభలో పాల్గొన్న నిజాంబాద్ ఎంపి అభ్యర్థి జీవన్‌రెడ్డి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా న్యాయస్థానంలో న్యాయవాది స్వర్గీయ హన్మంతరావు సంతాపసభ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించిన నిజాంబాద్ ఎంపి అభ్యర్థి తాటిపర్తి జీవన్‌రెడ్డి.

## జగిత్యాల జిల్లాలో షార్ట్ ఫిలిం సందడి

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామ నివాసి రాజరాంమోహన్‌రెడ్డి స్వీయ దర్శకత్వంలో మన పల్లెటాలెంట్ నిర్మిస్తున్న మన ఉగాది షార్ట్ ఫిలింను కళాశ్రీ అధినేత గుండేటి రాజు క్లాప్ కొట్టి ప్రారంభించి మాట్లాడుతూ మన జిల్లాలో షార్ట్ ఫిలిమ్స్‌తో కళాకారులకు ఉపాధి లబిస్తుందన్నారు.ఇది శుభ పరిణామం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నటి నటులు రాజ్‌రామ్‌మోహన్‌రెడ్డి ,రజని,గెటప్ శ్రీనివాస్,స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ జన్మదిన వేడుకలు

*పెగడపల్లి,ప్రభాతవార్త :*

పెగడపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఓరుగల శ్రీనివాస్,తాజా మాజీ సర్పంచులు గోలి మహేంద్రరెడ్డి, రవినాయక్,నాయకులు అమీర్‌శెట్టి లక్ష్మినారాయణ,కడారి తిరుపతి,పూసల తిరుపతి,చాట్ల విజయభాస్కర్,టౌన్ అధ్యక్షులు చాట్ల ప్రశాంత్‌యూత్ అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్,మద్దెల సుధీర్,చెట్ల కిషన్,కుంచ రాజేంధర్, బత్తిని చంద్రశేఖర్‌గౌడ్,కుంటాల విష్ణు,దీకొండ మహేంధర్,సుంకె అంజయ్య, సుంకర రవి,రమేష్‌గౌడ్,జితేంధర్‌గౌడ్,తడగొండ రాజు, తిరుపతి, కట్ల సత్తయ్య,కట్ల శ్రీనివాస్, శ్యామ్‌సుందర్‌రెడ్డి, పెద్దసత్యం, మల్యాల ఎల్లయ్య,నిశ్చిత్‌రెడ్డి,మాడిశెట్టి లక్ష్మినారాయణ,గర్వంద శేఖర్‌గౌడ్, పుల్కం జలపతి,బుర్ర శ్రీనివాస్‌గౌడ్, దుర్గాప్రసాద్, గణేష్‌రెడ్డి,పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మేడిపల్లి,భీమారం మండల బిజెపి ఆధ్వర్యంలో దీక్ష పిలుపు

*భీమారం,ప్రభాతవార్త :*



రైతు గోస జంగు సైరన్ కాంగ్రెస్‌పార్టీ అడ్డగోలు హామిలిచ్చి విస్మరిం చినందుకు బిజెపి ఆధ్వర్యంలో దీక్ష 2వ తేదిన కరీంనగర్ కేంద్రంలోని పార్లమెంట్ పార్టీ భవనంలో ఉదయం 10 గంటల నుండి ఒంటి గంట వరకు రైతుల కోసం చేసే దీక్షకు మేడిపల్లి-భీమారం మండలాల రైతులు పెద్దఎత్తున పాల్గొని సైరన్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రుణమాఫీ,వరిధాన్యంకు మద్దతుధర, బోనస్,రైతు భరోసా,ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు,మహిళలకు 2500 ఫించన్,కొత్త రేషన్‌కార్డులు,చదువుకునే యువతులకు స్కూటీలు వెంటనే ఇవ్వాలని కోరుతున్నారు.